జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 229 | హైదరాబాద్, జూన్ 8 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# 18సం.లు దాటిన ప్రతిఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్:మోడీ



న్యూఢిల్లీ,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వైరస్ గడిచిన వందేళ్లలో వచ్చిన అతిపెద్ద మహమ్మారని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గతంలో ఇలాంటిది చూడలేదని, అనుభవించలేదని చెప్పారు. ఈ శతాబ్ధంలోనే ఇది అత్యంత ఘోరమైన విషాదం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం సెకండ్ వేవ్ తర్వాత మొదటి సారి ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. " కరోనా వచ్చిన తర్వాత దేశంలో వైద్య రంగాన్ని బలోపేతం చేశాం. రెండో వేవ్ వచ్చిన తర్వాత ఆక్సిజన్ డిమాండ్ విపరీతంగా పెరిగింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి డిమాండ్ రాలేదు. విమానాలు, రైళ్ల ద్వారా ఆక్సిజన్ సరఫరా చేశాం. కోవిడ్ నిబంధనలను అందరూ పాటించాలి. మాస్క్, భౌతిక దూరం పాటించాలి. వ్యాక్సిన్ రక్షణ కవచం లాంటిది. వ్యాక్సిన్ తయారు చేసే సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా తక్కువగా ఉన్నాయి. విదేశాల నుంచి వ్యాక్సిన్ తెచ్చుకోవటం కఠినతరంగా ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. దేశంలో వందశాతం వ్యాక్సినేషన్‌కు ప్రణాళికలు రూపొందించాం. ఇందుకోసం మిషన్ ఇంద్రధనస్సును రూపొందించాం. ఇప్పుడు వ్యాక్సినేషన్ వేగవంతంగా జరుగుతోంది. వ్యాక్సినేషన్ వేగవంతం చేసే సమయంలోనే రెండో వేవ్ వచ్చింది. రెండు మేడిన్ ఇండియా వ్యాక్సిన్లను ప్రారంభించాం. కరోనాను ఎదురిస్తామనే విశ్వాసం అందరికీ ఉండాలి. తక్కువ సమయంలోనే మన శాస్త్రవేత్తలు సఫలమయ్యారు. 23 కోట్ల మందికి ఇప్పటి వరకు వ్యాక్సినేషన్ వేశాం. వ్యాక్సిన్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశాం. వ్యాక్సిన్ తయారు చేసే సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక సదుపాయాలతోపాటు భారీగా నిధులు కూడా కేటాయిస్తాం. మరో 3 వ్యాక్సిన్ల ట్రయల్స్ తుదిదశలో ఉన్నాయి. వివిధ దేశాల్లో ఉన్న వ్యాక్సిన్ల కొనుగోలు. కొంతమంది పిల్లలపై ఆందోళన వ్యక్తం చేశారు. నేజిల్ వ్యాక్సిన్‌పైనా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది సఫలమైతే పిల్లలకు సంబంధించిన వ్యాక్సినేషన్‌పైనా పరిశోధనలు జరుగుతాయి. ప్రపంచంలో చాలా తక్కువ దేశాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించి డబ్ల్యూహెచ్ఓ నిబంధనలు పాటిస్తున్నాం.

(మిగతా 2లో..)

## డబుల్‌బెడ్ రూం ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి: హరీష్‌రావు



హైదరాబాద్: దుబ్బాక నియోజకవర్గంలో నిర్మాణాలు పూర్తైన రెండు పడక గదుల ఇండ్ల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.3 కోట్లు మంజూరు చేశామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా దుబ్బాక పట్టణ 2బెడ్‌రూం ఇండ్ల ప్రారంభోత్సవం.. జులై 10 లోగా ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా రెవెన్యూ అధికారులు చేపట్టాలన్నారు. రైతులకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫలాలు అందాలంటే డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం తప్పనిసరన్నారు. ప్రధాన సాగునీటి కాల్వల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేశామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కాల్వల భూసేకరణకు ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలన్నారు.




www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

స్నేహా
గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


### ఆహార ధాన్యం ఉత్పత్తితో ...

# దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానం!



హైదరాబాద్,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:" ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం" జూన్ 7న సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆహారం కోసం అలమటించిన తెలంగాణ నేడు దేశానికే అన్నపూర్ణగా మారడం వెనక రాష్ట్ర ప్రభుత్వ కృషిని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనతికాలంలో రెండు పంటలకు రెండుకోట్ల ఎకరాల మాగాణాగా తెలంగాణను తీర్చిదిద్దకున్నామని సీఎం అన్నారు. దాదాపు మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యం ఉత్పత్తితో, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలోకి ఎదుగుతున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, ఆహార భద్రత ను దాటి దేశానికి ఆహార భరోసాను కల్పించే స్థితికి చేరుకున్నదన్నారు."రైస్ బౌల్ ఆఫ్ ఇండియా" గా తెలంగాణ వ్యవసాయం రూపుదిద్దుకోవడం పట్ల సీఎం కేసీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని పాలకులు తెలంగాణ వ్యవసాయాన్ని, నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేయడం మూలంగా.. సాగునీరు, తాగునీరు లేక, తెలంగాణ అల్లాడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న అనంతరం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పటిష్టం చేసుకుని, కాళేశ్వరం వంటి సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన నిర్మించుకుని నేడు ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుండడం, తెలంగాణ సమాజం గర్వపడే సందర్భమన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతి ఏటా రూ.45 వేల కోట్లతో వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,

(మిగతా 2లో..)



## గొర్రెల అమ్మకం దారుల సమస్యలు పరిష్కరిస్తాం: తలసాని

హైదరాబాద్: పరిశుభ్రమైన, నాణ్యమైన మాంసాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో చెంగిచెర్ల లో ఏర్పాటు చేసిన ఆధునిక పశు వధశాల (స్లాటర్ హౌస్) పరిధిలోని మొండె దారులు (గొర్రెలు, మేకల విక్రయదారుల) సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం బోడుప్పల్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, లీగల్ అడ్వైజర్ శేఖర్ యాదవ్, మొండె దారుల సంఘం అధ్యక్షులు నవీన్ యాదవ్, జాల నరసింహ యాదవ్ ల ఆధ్వర్యంలో మొండె దారులు మాసాబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి పలు సమస్యలను విన్నవించారు.

## ఆనందయ్య 'కె' మందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



అమరావతి,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆనందయ్య కె మందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆనందయ్య కె మందును నిపుణుల బృందం పరిశీలించిందని.. కె మందును పంపిణీ చేయొచ్చని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కంటి చుక్కల మందుపై రెండు వారాల్లో నివేదిక అందించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 21కి కోర్టు వాయిదా వేసింది.కాగా, నెల్లూరు జిల్లా గొలగమూడిలో ఆనందయ్య మందు పంపిణీని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. రోజుకి 2 వేల నుంచి 3 వేలమందికి ఆనందయ్య మందు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కేవలం సర్వేపల్లితోనే ఆనందయ్య మందు ఆగిపోదు. త్వరలోనే ఇతర జిల్లాలకూ ఆనందయ్య మందు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కాకాణి తెలిపారు.


## రూ.500 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో మార్కెట్లు:కేటీఆర్



మెట్‌పల్లి,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు అద్భుతంగా తయారయ్యాయని, పట్టణ ప్రగతి ద్వారా పట్టణాలను కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కొత్త మున్సిపల్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.'మెట్‌పల్లిలో రూ. 2.50కోట్లతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మిస్తున్నాం. కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం తలెత్తింది. రూ.500 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నాం. 138 మున్సిపాలిటీల్లో రూ.500 కోట్లు మార్కెట్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు 68 మున్సిపాలిటీలు ఉండేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీల సంఖ్య 142కు చేరింది. మౌలిక వసతులపైనా ప్రభుత్వం దృష్టిసారించింది.

(మిగతా 2లో..)

# స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి:సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ జూన్ 07 ప్రజాపాలన బ్యూరో : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ మహిళ సంఘాల ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రుణాలు పొందిన సంఘాలు వాటితో లబ్ది పొందేలా నిరంతరం అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వికారాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖపై సోమవారం నగరంలోని మంత్రి కార్యాలయంలో సమీక్షించారు. జిల్లాలో గత సంవత్సరం 11 వేల252 సంఘాలకు 304 కోట్ల రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుత సంవత్సరం 14230 సంఘాలకు 360 కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోటి 4 లక్షల పని దినాలకు గాను 66 లక్షల పని దినాలతో వికారాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ముందు నిలిచిందన్నారు. గ్రామాలలో మహిళ సంఘాల సభ్యులకు గ్రామనికి 5 చొప్పున వివిధ రకాల దుకాణాలకు 3218 మంది మహిళలను గుర్తించినట్లు,30 యూనిట్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని,ఈ నెల 15 నుండి వాటిని స్థానిక ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జీవనోపాధి కొరకు స్థానిక వనరులను వినియోగించుకుంటూ ఆయా సభ్యులకు లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు,జిల్లాలో వీటి కోసం 35 కోట్ల వరకు రుణాలు ఇప్పిస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు. వీటి ద్వారా ఏర్పాటు చేసే ఎస్ హెచ్ జి స్టోర్ ల తో నాణ్యమైన వస్తువులు,నిత్యావసర సరుకులు తక్కువ ధరకే లభిస్తాయన్నారు. జిల్లాలో మొత్తం ఒక లక్ష 98 వేల జాబ్ కార్డ్స్ కు 98 వేల మంది వివిధ రకాల పనులు చేస్తున్నారని,వాటితో వారికి నిరంతరం ఎదో ఒక పని చేసేలా ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతుల పనిముట్లు అమ్మే ఏరువాక కేంద్రాలు మోమిన్ పెట్,కుల్కచెర్ల,మాదిరి తాండూరు,దారుర్,పుడూర్ ల లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో నూతనంగా మరో 2వేల సంఘాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.వికారాబాద్ జిల్లాలో 1200 యూనిట్ల మేకలు,గొర్రెల కోసం ప్రత్యేక షెడ్ లు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. మోమిన్ పెట్,మర్పల్లి,బొంరాస్ పెట్ లలో ప్రత్యేకంగా స్థలాలు గుర్తించి ఏర్పాటు చేయాలన్నారు.సమావేశంలో పీడీ కృష్ణన్,అడిషనల్ పీడీ నర్సింలు,ఏ పి డి సరళ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం



కోరుట్ల, జూన్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలో సోమవారం మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల హామీలో కోరుట్ల పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని సంవత్సరంలోపే నిర్మిస్తాం అని కేటీఆర్ హామీ ఇచ్చిన హామీని నిలబెట్టకోకుండ కోరుట్ల పర్యటన చేయడం విడ్డూరం అని అన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులేక దరిధ్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్నారు. కారోన వలన గత ఏడాది , ఈ ఏడాది ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా స్పందించి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణం మొదలు పెట్టి పనులను పూర్తి చేయాలనికోరుతూ కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వాసన అజయ్, సత్యనారాయణ, యండీ నసిర్, రంజిత్, అంజిరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్ష చేపట్టిన పుండ్రా శ్రీనివాస్ రెడ్డి



మల్లాపూర్, జూన్ 07 ప్రజాపాలన ప్రతినిధి :కరోనా, నల్ల ఫంగస్ వచ్చినవారందరికి ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని అలాగే కరోనా, నల్ల ఫంగస్ బారిన పడి చనిపోయిన కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు సోమవారం మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుండ్రా శ్రీనివాస్ రెడ్డి తన స్వగృహంలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01: 00 వరకు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రభుత్వ పథకాలలో నిర్లక్ష్యం కొరవడిందని కనీసం ఈ కరోనా బారినపడిన వారికి మెరుగైన ఉచిత వైద్య చికిత్స అందించాలని కోరుతూ కరోనాతో ప్రాణాలను కొలుపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.

## కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలి - డీసీసీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష...

జగిత్యాల, జూన్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఒకరోజు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన దీక్షలో ఉన్న జిల్లా అధ్యక్షుడు నాయకులు మాట్లాడుతూ బి.పి.ఎల్ కుటుంబాలన్నింటికి కరోనా మరియు బ్లాక్ పంగస్ చికిత్సను ప్రతి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందించాలని సూచించారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని కరోనా మహమ్మరితో మరణించిన కుటుంబాలకు 20 లక్షల ఎక్సుగ్రెసియా ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి గిరి నాగభూషణం కౌన్సిలర్లు నక్క జీవన్ కల్లేపల్లి దుర్గయ్య నాయకులు బండ శంకర్ సురేందర్ రెడ్డి బండ భాస్కర్ రెడ్డి తాటిపర్తి దేవేందర్ రెడ్డి గుండ మధు ధర రమేష్ బాబు బొల్లి శేఖర్ పులి రాము పూర్ణచందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.




## మంత్రి పర్యటన సందర్భంగా బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



కోరుట్ల,జూన్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణం లో సోమవారం రోజున మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్ ఖండించారు.కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులను ఆక్రమంగా ఆరెస్టు చేసి సారంగపూర్ మండల పోలీసు స్టేషన్ కు తరలించడం వెనుక ఆంతర్యం ఏమిటని చిరుమల్ల ధనుంజయ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా చిరుమల్ల ధనుంజయ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ కోరుట్ల నియోజకవర్గంలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావును గెలిపించిన సంవత్సరం లోపే కోరుట్ల పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తాం అని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. లక్షకు పైగా జనాభాతో జగిత్యాల జీల్లాలో రెండవ అతి పెద్ద మున్సిపాలిటీగా పేరుపొందిన కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతిలేక దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, కరోనా వలన గత ఏడాదితో పాటూ ఈ ఏడాది కూడా ప్రైవేట్ అసుపత్రిలో వైద్యం చేయించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సోకి చాలా మంది ప్రజలు మరణించడం జరిగింది,దయచేసి ఇప్పటికైనా మీరు స్పందించి కోరుట్ల పట్టణ ప్రజల కల అయినటువంటి 100 పడకల ఆసుపత్రిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామని ధనుంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్,సేవా హీ సంఘటన జిల్లా కో కన్వీనర్ ఇందూరి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమల వాసు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, బిజెపి నాయకులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ కువైట్ వ్యాక్సినేషన్ తీసుకోవాలి

**కార్పొరేటర్ లలితా రాణి**



పాలేరు జూన్7 (ప్రజాపాలన ప్రతినిధి)ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం లోని దానవాయిగూడెం 59వ డివిజన్ కు చెందిన వీధి వ్యాపారులకు కార్పొరేటర్ లలితా రాణి గారు దగ్గర ఉండి రికాబ్ బజార్ స్కూల్ లో కోవిడ్ వాక్సిన్ ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ దీపిక సభిహా అంజుం, చాగంటి అరుణ,పెద్దవలి లక్ష్మి తదితరుల పాల్గోన్నారు

## ప్రతి ఒక్కరు సేవాభావం అలవర్చుకోవాలి - ఎమ్మెల్యే



జగిత్యాల, జూన్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి చిరంజీవి కుమారులు పవన్ గోపికృష్ణ ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ వాసవి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 లక్షల విలువగల 8 ఆక్సిజన్ కాన్సన్టేటర్లలో 4 జగిత్యాల మున్సిపాలిటికి మరియు 4 జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆసుపత్రి అర్ఎంవో రామకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమైన ఆక్సిజన్ కోసం జగిత్యాల పట్టణ ప్రజల కోసం కృత్రిమంగా ఉత్పత్తిచేసే 8 ఆక్సిజన్ కాన్సన్టేటర్లను అందించడం చాలా గొప్ప విషయమని వారికి ధన్యవాదాలు తెలిపారు. గౌరీశెట్టి చిరంజీవి కుటుంబంతో చాలా సంవత్సరాల నుండి సన్నిహిత సంబంధం ఉన్నదని అన్నారు. మాతృదేశం కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేవ కార్యక్రమాలు చేయడం చాలా ఆదర్శనియమని పేర్కొన్నారు. మాతృదేశ రుణాన్ని తల్లిదండ్రుల రుణాన్ని తీర్చుకుంటున్నారని అనేక సామాజిక కార్యక్రమాలు చేయాలని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ గట్టు సతీష్ కౌన్సిలర్లు బొడ్ల జగదీష్ కప్పల శ్రీకాంత్ గుగ్గిళ్ల హరీష్ జుంబర్తి రాజ్ కుమార్ అల్లే గంగసాగర్ పులి రమ టివి సూర్యం మంచాల కృష్ణ ప్రతాప్ కూతురు శేఖర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## స్వీపింగ్ యంత్రాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



జగిత్యాల, జూన్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో పరిశుభ్రత కోసం 14 వ ఆర్థిక సంఘ నిధులైన 50 లక్షలతో కోనుగోలు చేసిన నూతన స్వీపింగ్ యంత్రాన్ని సోమవారం రోజున జగిత్యాల టవర్ ప్రాంతంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి ఇచ్చిన నిధుల ద్వారా పట్టణ పరిశుభ్రత పచ్చదనం పట్టణ అభివృద్ధికి నిధులను వెచ్చిస్తున్నామని జగిత్యాల జిల్లా ఏర్పడిన తర్వాత చాల మంది ప్రజలు స్థిర నివాసాలు ఏర్పరచుకోవడం మరియు శివారు ప్రాంతాలైన శంకులపల్లి గోవిందపల్లి టిఆర్ నగర్ ను పట్టణంలో కలపడం ద్వారా జగిత్యాల పట్టణంలో దాదాపు 20 వేల వరకు జనాభా పెరిగిందని అన్నారు. ఇంతటి జనాభా కోసం పరిశుభ్రత విషయం అనేది కత్తి మీద సామే అని రాబోయే వర్షాకాలంలో కరోనా డెంగ్యూ మలేరియా ఇలా అనేక రోగాలు విజృంభించే అవకాశం ఉన్నదని అందువల్లనే ఈనాడు స్వీపెంగ్ యంత్రాన్ని ప్రారంభించమని పేర్కొన్నారు. పట్టణ ప్రజల పరిశుభ్రత కోసం 32 ఆటోలు 8 ట్రాక్టర్లు 1 జెసిబి కొనుగోలు చేశామని సేకరించిన చెత్తను జగిత్యాల నూకపల్లి శివారులో దాదాపు 15 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ గట్టు సతీష్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ధాన్యం ఉత్పత్తితో ... దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు ఆహార భద్రతతోపాటు సామాజిక జీవన భద్రత కూడా ప్రభుత్వం కల్పిస్తున్నదని సీఎం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తిండికి లోటు ఉండకూడదనే లక్ష్యంతో, ఆహార భద్రతను కల్పించడంలో భాగంగా, ఒక వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి కిలో రూపాయి చొప్పున " ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు)" ద్వారా నాణ్యమైన బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. రేషన్ కార్డు కలిగిన మొత్తం 87,41,000 కుటుంబాల్లోని 2,79,27,000 ( రాష్ట్ర జనాభాలో 72శాతం) మందికి కేవలం 1 రూపాయికి కిలో చొప్పున 20 లక్షల మెట్రిక్ బియ్యాన్ని సాలీనా పంపిణీ చేస్తున్నదని సీఎం తెలిపారు. ఇందుకు గాను కిలో ఒక్కంటికి రూ.28.24 పైసల చొప్పున ప్రతి ఏటా రూ.2,088 కోట్ల సబ్సిడీని భరిస్తున్నదన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ ఆహార భద్రతను ప్రభుత్వం కల్పిస్తున్నదని సీఎం కేసీఆర్ వివరించారు. రేషన్ కార్డుదారులు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పోర్టబిలిటీ రూపొందించిందన్నారు. తద్వారా తెలంగాణ పౌరులు రాష్ట్రంలో ఎక్కడున్నా ఆహార భద్రత లభించే ఏర్పాటును ప్రభుత్వం చేసిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## 18సం.లు దాటిన ప్రతిఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్:మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సీఎంల సమావేశంలో వచ్చిన సలహాలు, సూచనలు పాటించాం.కరోనా వల్ల ఇబ్బంది పడేవారికే ప్రధానంగా వ్యాక్సిన్లు వేశాం. కరోనా రెండోదశ వచ్చేలోపు ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సినేషన్ ప్రారంభించకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేం. వైద్యులకు వ్యాక్సిన్ వేయడం వల్లే పరిస్థితి మెరుగ్గా ఉంది. వైద్యులు లక్షలాదిమంది ప్రాణాలను కాపాడారు . ఈ మధ్య అనేక సూచనలు, డిమాండ్లు మా ముందుకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకు కొనుగోళ్లు చేసే అవకాశం ఇవ్వట్లేదని ప్రశ్నించారు. లాక్‌డౌన్ విషయంలో రాష్ట్రాల డిమాండ్‌ను అంగీకరించాం. వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని వికేంద్రీకరించాలని రాష్ట్రాలు కోరాయి. మా పరిధిలో ఉన్న అంశాలు కేంద్రం ఎందుకు జోక్యం చేసుకుంటోందని ప్రశ్నించాయి. దేశంలోని మీడియాలో ఓ వర్గం ఇలాంటి డిమాండ్లపై ప్రచారం చేశాయి. మే 1 నుంచి వ్యాక్సిన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్రాలకే ప్రాధాన్యత. వ్యాక్సిన్ల విషయంలో రాష్ట్రాలకే పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనే డిమాండ్ ఉంది " అని అన్నారు.

## రూ.500 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో మార్కెట్లు:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

స్మశానవాటికల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. మొదటి దశలో 71 మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లు కడుతున్నాం. మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లకు రూ.325 కోట్లు కేటాయిస్తున్నాం. మున్సిపాలిటీలకు ప్రతినెలా రూ.148 కోట్లు విడుదల చేస్తున్నామని' కేటీఆర్ పేర్కొన్నారు.

## మాల మహానాడు అల్లాడి ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని స్థానిక ఏ ఎం సి కాలనీ నందు నిరుపేదలైన మూడు వందల కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. సోమవారం అల్లాడి పౌల్ రాజు మరియు కాలనీ యూత్ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి కూరగాయల ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని ప్రముఖ వైద్యురాలు చల్లగుళ్ళ స్పందన తండ్రి నాగేశ్వరరావు, జెడి ఫౌండేషన్ సభ్యులు, ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ సోమశేఖర్, శోభన్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కరోనా కష్టకాలంలో, లాక్ డౌన్ సమయంలో నిరుపేద కుటుంబాలు పనులు లేక పస్తులు లు ఉండడం చాలా బాధాకరమని అటువంటి వారికి చాతనైనంత గా మానవతావాదులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడి జయరాజ్, కొంగా దిలీప్, ఉదయ్ కాంత్, కనకరాజు, కొండ, దేగల రాజు, బర్ల రామకృష్ణ, దుర్గారావు, యేసు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా బాధితులకు నిత్యావసరాల పంపిణీ



పాలేరు జూన్ 7 ( ప్రజాపాలన ప్రతినిధి):ఖమ్మం జిల్లా:- పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో మన మున్నూరు కాపు సంఘం నాలుగు కుటుంబాల నలుగురు మహిళలకు కరోనా వైరస్ సోకిన విషయం తెలుసుకుని, రాష్ట్ర మున్నూరు కాపు కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తంరావు, మరియు రాపర్తి రవికుమార్, ఖమ్మం, గండు సతీష్ , అమ్మగూడెం, పువ్వాల్ల అజయ్ బాబు, మల్లేపల్లి, వేనేపల్లి హనుమంతురావు మల్లేపల్లి,టింగల్కర్ వెంకటేశ్వర్లు, చెన్నారం వారి సహాయ సహకారాలతో మల్లేపల్లి గ్రామంలోని నలుగురు మహిళలకు పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, దంపతుల ఆధ్వర్యంలో నిత్యావసరాల సరుకులు కూరగాయలు కోడిగుడ్లు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మల్లేపల్లి గ్రామ అధ్యక్షుడు వేనేపల్లి హనుమంతురావు, నేలకొండపల్లి గ్రామ అధ్యక్షుడు తోట శ్రీన,పువ్వాల్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం



జన్నారం, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని సంగీత తెలిపారు. సోమవారం మండలంలోని కలమడుగు గ్రామంలో గల విత్తనాల దుకాణాన్ని ఎస్సై మధుసూదన్ రావు ఆర్ ఐ కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొంటే వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అలాగే అధిక ధరలకు విత్తనాల నమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు రసీదు చూపించి పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

## "కాకా" ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి



బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి:కరోణా కష్టకాలంలో లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ శ్రీ .జీ. వెంకట స్వామి "కాకా" ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు జి.వివేక్ వెంకటస్వామి సహకారంతో సోమవారం కాసిపేట మండలం లోని కాసిపేట, ముత్యంపల్లి, చిన్న ధర్మారం, ఎస్సీ కాలనీ, గ్రామాలలోని 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు మంచిర్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణబిజెపి అధ్యక్షులు కోడి రమేష్, బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రాచర్ల సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, తాండూర్ మండల ఇన్చార్జ్ రేవెల్లి రాజలింగు, జిల్లా ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దుడపాక బలరామ్, కిసాన్మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అటుక పురం రమేష్, సూరం సంపత్, బాకి నరేష్, బాకి కిరణ్, కంబాల అరవింద్, పోల బోయిన పోషమ్, తదితరులు పాల్గొన్నారు.


## బాల్కసుమన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్



బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల అకాల మృతి చెందిన బాల్క సురేష్ మృతి తెరాస పార్టీ కి వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ అన్నారు.సోమవారం నాడు సురేష్ స్వగ్రామమైన మెట్ పెల్లి జిల్లా రేగుంట గ్రామంలో తన స్వగృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ బాల్క సురేష్ తెరాస పార్టీ కోసం రాష్ట్ర ఏర్పాటులో ఎనలేని సేవలు చేశారని ఆ సేవలకు గుర్తింపుగా మెట్ పెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించారని అన్నారు. అనంతరంప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల ప్రవీణ్ తో పాటు బెల్లంపల్లి పట్టణ టీబీజీకేఎస్ నాయకుడు కానుగంటి కుమారస్వామి, తెరాస సీనియర్ నాయకులు బంక రమేష్, తాటికొండ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు కోవిడ్ టీకా వేయడానికి రిజిస్ట్రేషన్

బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారస్తుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ స్ప్రెడర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం వివిధ ఏరియాల్లో షాప్ ల వద్ద నమోదు చేపట్టామని 16వ వార్డ్ కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్,12వ వార్డ్ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ తెలిపారు.సోమవారం నాడు తమ వార్డు పరిధిలోని పాత బస్టాండ్ ఏరియాలోని వ్యాపారస్తులకు మరియు షాప్ లలో పనిచేసే గుమస్తాలకు వ్యాక్సిన్ పై అవగాహన కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని 12వ వార్డు లో కూరగాయల సంత మెడికల్ షాపులు కిరాణా షాప్ స్వీట్ హౌస్ లో నమోదు కోసం రిజిస్ట్రేషన్ చేయించమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, బిల్ కలెక్టర్ లక్ష్మణ్, మరియు ఆర్ పి అరుణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# పెంచిన ధరలను తగ్గించాలి:సబ్బని కృష్ణ

బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి:పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని లేదంటే అన్ని వర్గాల పార్టీలు ప్రజలతో ఏకం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎం సిపిఐ యు మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఇ సబ్బని కృష్ణ అన్నారు.సోమవారం నాడు స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తాలో మోటార్ సైకిళ్లకు తాళం పెట్టి లాగుతూ నిరసన తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కరోనా మహమ్మారి తో ఇప్పటికే ప్రాణాలు,ఆస్తులు సర్వం కోల్పోతున్న ప్రజలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్,మంచినూనె తదితర నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ చుక్కలు చూపిస్తుందని, ధరలు ఆకాశాన్ని అంటడం వల్ల దిన కూలీలు, రెక్కాడితే డొక్కాడే కష్టజీవులు,బడుగు,బలహీన వర్గాల ప్రజలు తల్లడిల్లుతున్నారని అన్నారు,ప్రజావ్యతిరేక పాలనను ఇప్పటికైన మానుకొని పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించకపోతే,అన్నివర్గాల ప్రజల్ని ఆదుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు, ప్రజాస్వామ్య, అభ్యుదయ వాదులు,ప్రగతిశీల శక్తులు అధిక ధరలపై మోడీ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించి బూర్జువా పాలనకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని కృష్ణ, సబ్బని రాజేంద్రప్రసాద్, ఆరేపల్లి రమేష్ విజయలక్ష్మి, గౌతమి, అరుణ్, నరేష్, అశోక్, ఆకాష్, బండి మల్లేష్, రాళ్లబండి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూమిని కాపాడాలి:అఖిలపక్షం డిమాండ్



బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని సర్వే నంబర్ 109, 112, కన్నాల శివారు లోని ప్రభుత్వ భూముల్లో భూకబ్జాదారులు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని బెల్లంపల్లి పట్టణ అఖిలపక్షం సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతుంటే మెడికల్ కాలేజీ కోసం కేటాయించిన స్థలాలు భూ అక్రమనదారులు కబ్జాలు చేస్తూ చిన్నచిన్న రూము నిర్మిస్తూ ఒక గుంట స్థలానికి రెండు లక్షల రూపాయల చొప్పున అమ్మకాలు చేస్తున్నారని ఇప్పటికైనా వారిపై వెంటనే చర్యలు తీసుకొని నిర్మాణాలను నిలుపుదల చేస్తూ మెడికల్ కాలేజ్ కోసం ప్రభుత్వ భూములను ఉపయోగించాలని స్థానిక మండల రెవెన్యూ అధికారికి మరియు ఆర్ డి ఓ గారికి వారు విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలి



మంచిర్యాల టౌన్,జూన్07, ప్రజాపాలన:అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరోనా కట్టడికి లాక్ డౌన్ విధించడంతో పేద ప్రజలు పనులు లేక ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం 10 కిలోల బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే బియ్యం ఇవ్వాలనే ఆలోచన సరైంది కాదని, గత రెండు, మూడు సంవత్సరాల క్రితం నుంచి రేషన్ కార్డు మార్పుల కోసం చాలామ దరఖాస్తు చేసుకున్న ఆన్ లైన్ సమస్యలతో ఇప్పటికీ కార్డులు అందలేదని ఆయన వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 15 కిలోల బియ్యం పంపిణీ చేయాలని, పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో.డివైఎఫ్ఎస్ఐ మండల కన్వీనర్ మందపల్లి మహేష్, కో-కన్వీనర్, అడ్లూరి హరీష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు బైరం లింగన్న, నాయకులు డి. రమేష్, కె. రమేష్, యు. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**"సఖి నిర్వాహకురాలు సౌజన్య"**

**వయసు పెంపు పై అభిప్రాయ సేకరణ**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్07, ప్రజా పాలన: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళల ఆరోగ్యం బాల్య వివాహాల వలన దెబ్బతింటుందని, సఖి సెంటర్ నిర్వాహకురాలు సౌజన్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సఖి కార్యాలయంలో వివాహ వయసు పెంపు పై పలువురి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి నిర్వాహకురాలు సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం వివాహ వయస్సు పెంచడానికి విద్యార్థుల నుండి అభిప్రాయాల సేకరణ చేస్తుందని తెలిపారు. వివాహ వయస్సు18 నుండి 21 కి పెంచడం మంచిదన్నారు. రాష్ట్రాలతో పోలిస్తే మహిళల ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. దీనిలో భాగంగానే పెద్ద మొత్తంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల నుండి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మమత, కేస్ వర్కర్ మౌనిక, ఐటి రుబీనా, పారామెడికల్ హారిక, లు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు అధ్యాపకుల ఆవేదన



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 07 , ప్రజా పాలన:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల,యందు అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులకు లాక్డౌన్ కాలంలోని 2 నెలల వేతనాలు చెల్లించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ప్రభుత్వ ఆ దినం లో నడుస్తున్న గురుకులాలు, జెడ్పి పాఠశాలలు, కేజిబిలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, తాత్కాలిక సేవలు, పొరుగు సేవలు, విద్యా వాలంటీర్లు, అతిథి అధ్యాపకులుగా చేస్తున్నారన్నారు. వీరికి ప్రస్తుతం కరోనా కోవిడ్ కాలంలో రెండు నెలలు లాక్ డౌన్ ఉండడం తో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబాలను పోషించుకో లేక పోతున్నారన్నారు. కావున ప్రభుత్వం కోవిడ్ 2 నెలల కాలంలోని జీతాలు చెల్లించాలని కోరారు.

## రైతులకు పంటలపై అవగాహన కల్పించాలి

**నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఐ(ఎంఎల్)రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 06 ,ప్రజా పాలన:జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు పంటల పైన పూర్తి అవగాహన కల్పించి, గ్రామ గ్రామాన వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులకు పంట పైన అవగాహన కల్పించి, గ్రామాలలో సమావేశాన్ని నిర్వహించాలని, వర్షాకాలంలో వేసే పంట పై పూర్తి అవగాహన రైతులకు కల్పించాలన్నారు. విత్తనాలు, ఎరువుల, పైన వారికి నాణ్యమైన విత్తనాలు ఏవో తెలియజేయాలన్నారు. బార్ కోడ్ ఉన్న విత్తనాలను రైతులు వాడాలని, నకిలీ విత్తనాల పై పూర్తి అవగాహన కల్పించి రైతులకు న్యాయం చేయాలన్నారు. వర్షాకాలం రాగానే దళారులు రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అనుమతి లేని ఫర్టిలైజర్స్ వాటి పై చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనం కవర్ పైన ఉన్న రేట్లను తగ్గించి తక్కువ ధరలకే అందించే విధంగా చూడాలన్నారు. విత్తనాలు, ఎరువులు, మందులు, ప్రభుత్వం అందించే విధంగా చూడాలన్నారు.



SNEHA CLUB — PAY BACK TO SOCIETY

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, జూన్ 2021

# 15 నుంచి రైతు బంధు... నిధులెలా..?

రైతులందరికీ రైతుబంధు వర్తింపు చేస్తున్నా? ఇప్పుడు నిధుల సర్దుబాటు సమస్యగా మారింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో వానాకాలం సీజన ?. రైతుబంధు పెట్టుసాయం పంపిణీ మొదలుకానుంది. ఇప్పటికే వ్యవసాయ శాఖకు నిధులను జమ చేయాల్సి ఉండగా ఇంకా సర్దుబాటుల్లోనే ఉన్నారు. బడ్జెట్?లో ఈసారి రూ. 14వేల కోట్లు రైతుబంధు కోసం కేటాయించినా.. ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో ఇబ్బందిగా మారుతోంది. మరోవైపు ఈ పథకం తొలినాళ్లలో మే 10 నుంచే పెట్టుబడి సాయం పంపిణీ మొదలైనా ఇప్పుడు జూన్?కు చేరింది. ప్రస్తుతం రైతుబంధుపై ఆడా చేసుకునే పరిశీలన జరుగుతున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్థిక శాఖ నుంచి కూడా దీనిపై కసరత్తు జరుగుతుందంటున్నారు. కానీ ఇప్పటికే సీఎం కేసీఆర్ రైతుబంధు పంపిణీ రైతులందరికీ చేస్తామని ప్రకటించారు. కానీ కొంతమంది రైతుల చేతుల్లో పదుల సంఖ్యల ఎకరాల భూమి ఉండటంతో కౌలుకు ఇచ్చేశారు. కానీ కౌలురైతులకు మాత్రం ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందడం లేదు. మరోవైపు సాగులో లేని భూమికి కూడా ప్రతీఏటా కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం కింద అందుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో బడా రైతులకు, సాగుకు యోగ్యం లేని భూమికి రైతుబంధు పెట్టుబడి సాయాన్ని నిలిపివేయాలంటూ ప్రభుత్వానికి సలహాదారులు సైతం సూచిస్తున్నారు. రాష్ట్రంలో సాగుకు పనికి రాకుండా ఉన్న భూమికి రూ. 3300 కోట్లు రైతుబంధు పెట్టుబడి సాయంగా అందిస్తున్నారని ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రచురించే గణాంకాల ప్రకారం రాష్ట్ర భూ విస్తీర్ణం 112.08 లక్షల హెక్టార్లు. ఇది దాదాపుగా 2.77 కోట్ల ఎకరాలకు సమానం. ఇందులో ప్రభుత్వ అటవీ భూమి, చెరువులు, కుంటలు, కాల్వలు, రైల్వేలు, రోడ్లు, స్కూళ్లు, కాలేజీలు, ఆట స్థలాలు, ప్రభుత్వ ఆఫీసులు, ఆసుపత్రులు మొదలగు వాటి కింద ఉన్న మొత్తం భూమి 83 లక్షల ఎకరాలు. ఇక నగరాలు, గ్రామాలు, రియల్ ఎస్టేట్ విస్తరించి ఉన్న భూమి 24 లక్షల ఎకరాలు. వివాదాలున్న భూములు 17.80 లక్షల ఎకరాలు. రైతుల వద్ద ఉన్న వ్యవసాయేతర భూములు 11.95 లక్షల ఎకరాలు. సాగుకు అనువైన భూమి కోటి 61 లక్షల ఎకరాలు. ఈ భూమిని సాగుచేస్తున్న రైతుల సంఖ్య 58.33 లక్షలు. సాగుకు అనువుగా ఉన్న భూమిలో సాగు విస్తీర్ణం ఏటా ఒకేలా ఉండదు. అది వర్షాలపై ఆధారపడుతుంది. ఆశించినస్థాయిలో వర్షాలు కురిస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుంది. లేకుంటే తగ్గుతుంది. సాగు విస్తీర్ణం గరిష్టంగా నమోదైంది కోటి 20 నుంచి కోటి 32 లక్షల ఎకరాలు మాత్రమే. అంటే సాగుకు అనువుగా ఉండి పంట వేయని భూమి ఏటా సుమారు 33 లక్షల ఎకరాలకు పైగానే ఉంటుంది. అంతేకాకుండా దీనిలో 60 వేల ఎకరాలు పక్కాగా రాళ్లు, బండరాళ్లే. ఇలాంటి మొత్తం సాగులోని భూములకు సాలీనా అందుతున్న రైతుబంధు ఆర్థిక సహాయం రూ. 3,300 కోట్లపేనే ఉంటోంది. పంట పెట్టిన వారికి, పెట్టని వారికి సమానంగా ఆర్థిక సహాయం అందించటం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు కూడా గతంలోనే ఉత్పన్నమయ్యాయి. సాగుకు అనువైనప్పటికీ సాగుచేయని ఈ భూస్వాములంతా 25 ఎకరాలకుపైగా భూకమతాలు కలిగివున్న వ్యాపారవేత్తలు, ఉన్నత ఉద్యోగస్థులు, ఎన్ఆర్ఐలు, వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చుకున్న బడా భూస్వాములే. ఇక రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్నరైతులు 18 లక్షల మంది. వీరికి అందుతున్న ఆర్థిక సహాయం రూ.415 కోట్లు. రెండెకరాలలోపు భూమి ఉన్న వ్యవసాయదారుల సంఖ్య 24 లక్షలు. వీరికి అందుతున్న ఆర్థిక సహాయం 1,292 కోట్లు. కానీ సాగు చేయని భూమికి ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం అక్షరాలా రూ. 3,300 కోట్లు. మరి ఇంత మొత్తం ఎక్కడికిపోతోంది..? ఆ సాయం ఎవరు తీసుకుంటున్నారనేది రాష్ట్రమంతా తెలిసిన బహిరంగ రహస్యమే. ప్రభుత్వం కూడా ఎంతసేపూ రైతుబంధు పథకం అమలు కోసం రూ. 14 వేల కోట్లు దాదాపు 58 నుంచి 60 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ అయిన విషయాలే చెబుతుంది కానీ అందులో సాగుభూములెన్ని? పడావు భూములెన్ని? అనే వివరాలను మాత్రం చెప్పడం లేదు. ఇప్పటి వరకు ఈ వివరాలను ప్రభుత్వం అందించిన దాఖలాలు కూడా లేవు. అయితే అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం లెక్కలేస్తే.. రాష్ట్రంలో సాగు అయిన భూముల విస్తీర్ణం చూస్తే 2020 వానాకాలంలో లక్షా 20 వేల ఎకరాలు, యాసంగిలో 60 లక్షల ఎకరాలు సాగు చేస్తుండగా రెండు సీజన్లకూ కలిపి మొత్తం కోటి 80 లక్షల ఎకరాలు అవుతాయి. వాస్తవానికి వానాకాలంలో సాగు చేసిన భూమిలోనే యాసంగిలోనూ రైతు పంటలు పండిస్తుంటాడు. సీజన్లను బట్టి వేర్వేరుగా, ప్రత్యేకంగా సేద్యపు భూములు ఉండవు. నీటి లభ్యత తదితర అంశాలు యాసంగి సేద్యపు విస్తీర్ణానికి ప్రామాణికంగా నిలుస్తాయి. అయినప్పటికీ 1.80 కోట్ల ఎకరాలను పరిగణనలోకి తీసుకున్నా? ఈ విస్తీర్ణానికి రూ. 9 వేల కోట్లు రైతుబంధు పథకం కోసం సరిపోతాయి. పడావు భూములు, వృథాగా పడి ఉన్న, రాళ్లు, రప్పలతో ఉన్న బంజరు, పడావు భూములకు కూడా రైతుబంధు పేరిట దాదాపు రూ. 3,300 కోట్లు ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. అదేవిధంగా ఐదెకరాల వరకు భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇస్తామని పరిమితి విధిస్తే 45 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్న బడా రైతులకు పథకాన్ని వర్తింపజేయాల్సిన అవసరమే లేదు.

# మత్తులో తూలుతున్న యువత

ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదు. ఇక్కడ ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. 2019లో సంభవించిన సంఘటన ఇది. కొత్తగా పెళ్ళయిన ఒక జంటను, వధువు మేనత్త స్వయంగా తన ఖర్చుపై హనీమూన్ నిమిత్తం ఖతర్‌కు పంపింది. ఆ వధూవరుల బ్యాగులో వారికి తెలియకుండా మాదక ద్రవ్యాలను పంపించగా ఖతర్ విమానాశ్రయంలో బ్యాగేజి పరిశీలన అనంతరం ఆ జంటను అరెస్ట్ చేశారు. ఖతర్ న్యాయస్థానం ఆ అమాయక జంటకు సమారు కోటిన్నర రూపాయల జరిమానా, పది సంవత్సరాల జైలు శిక్ష విధించింది. హనీమూన్ నుంచి వారు ఎన్నాళ్ళకూ తిరిగిరాకపోవడంతో స్వదేశంలో తల్లిదండ్రులు, అత్తమామలు తీవ్రంగా కలవరపడసాగారు. ఒక రోజు ఖతర్ నుంచి ఒక మహిళ ముంబైలోని వధువు తండ్రికి ఫోన్ చేసి మీ కూతురు, అల్లుడు డ్రగ్స్ కేసులో పట్టుబడి జైళ్ళో ఉన్నారని చెప్పింది. హతాశుడైన ఆ తండ్రి ఖతర్‌కు వచ్చి ఏడాదిన్నర పాటు ఒక హోటల్‌లో బస చేసి జరిగిన ఘోరం వివరాలు తెలుసుకున్నాడు. ముంబైలో తన కుమార్తె, అల్లుడి చేతికి బ్యాగేజి ఇచ్చిన వ్యక్తులపై కేసు నమోదయి, సరైన దిశగా విచారణ జరిగినట్లుగా ఖతర్ న్యాయస్థానం భావిస్తే మాత్రమే జంట విడుదలకు ఆవకాశం ఉన్నట్లుగా ఆ దేశ అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఆ తండ్రి భారత్‌కు తిరిగి వచ్చి పోలీస్ స్టేషన్ మొదలు ప్రపధానమంత్రి కార్యాలయం దాకా 17 ప్రభుత్వ శాఖల చుట్టూ తిరిగాడు. మరాఠీ నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి అరబ్బి భాషలోకి మహారాష్ట్ర పోలీసుల ఎఫ్.ఐ.ఆర్., పంచనామాలను అనువాదం చేయించేందుకు లక్షలాది రూపాయలను ఆ కుటుంబం ఖర్చు చేసింది. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్.సి.బి. విచారణ చేసి బ్యాగేజి ఇచ్చిన మేనత్తతో సహా ఆరుగురిని సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసినట్లుగా ఇచ్చిన నివేదికను దౌత్యవర్గాల ద్వారా ఖతర్‌కు సమర్పించిన అనంతరం అతి అరుదైన కేసుగా ఖతర్ సుప్రీంకోర్టు కేసును పునఃసమీక్షించి జంటను నిర్దోషులుగా ప్రకటించింది.


# ఏ తీరాలకి ఈ చదువులు...!



మురళీకి 35 ఏళ్ళు ఉంటాయి. ఏదొక ప్రభుత్వ ఉద్యోగం వచ్చేంతవరకు వివాహం చేసుకోనని ఇంట్లో చెప్పాడు. రెండు సంవత్సరాలు శ్రమించి ఈ మధ్యనే జూనియర్ లెక్చరర్ ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాడు. ఉద్యోగం రావడంతో మురళీ తల్లిదండ్రులు పెళ్ళి సంబంధాలు చూడటం ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో మురళీకి త్వరగానే పెళ్ళి కుదిరింది. ఇంతలోనే కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో మురళీకి కరోనా సోకింది. వైద్యులు మందులిచ్చి హోమ్ ఐసోలేషన్ ఉండవచ్చు అని చెప్పారు. కరోనా అనగానే ఆయనలో ఆందోళన పెరిగింది. కరోనా అని తెలిస్తే పెళ్లి సంబంధం చెడిపోతుందేమోనని మురళీ సందేహించాడు. తీవ్ర ఒత్తిడి మధ్య ఆయనలో అలసట పెరిగింది. జీవితంలో కాస్త ఆలస్యంగా సెటిల్ అయ్యాననే భావన ఆయనలో ఉంది. దీనితో మరింత ఒత్తిడికి గురై ఓ తెల్లవారుఝామున ఊరి బయట ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుందర్ మంచి ఉపాధ్యాయుడు. కాకపోతే కాస్తంత భయస్తుడు. అందుకు తోడు ఆయనకు విశ్వాశాలు కూడా ఎక్కువే. కరోనా కాలంలో ఆయన పెద్దగా బయటికి పోలేదు. అయినా ఆయనకి కరోనా సోకింది. వైద్యుడిని సంప్రదించకుండా తనకి తెలిసిన సొంత వైద్యం చేసుకోవడం మొదలుపెట్టాడు. ముక్కులో నిమ్మరసం పిండుకోవడం లాంటివి చేశాడు. కరోనా తగ్గకపోగా, మరింత పెరిగి తుదిశ్వాస విడిచాడు. రేణుక మంచి విద్యార్థిని. ఐ.ఐ.టి లో చేరి ఇంజినీరింగ్ చేయాలనుకుంది. తృటిలో ర్యాంక్ మిస్ అయ్యింది. ఎంసెట్ లో మంచి మార్కులు వచ్చాయి. కానీ ఆ అమ్మాయికి సంతృప్తి లేదు. తన సహచర విద్యార్థులలో చాలామంది ఐ.ఐ.టిలలో చేరడం చూసి అవమానంగా భావించింది. తన తండ్రి తన చదువుకు చాలా ఖర్చు పెట్టాడు. అయినా ఆయన కోరికని నెరవేర్చలేక పోయానని అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంది. చదువుతోనో, కొన్ని విశ్వాశాల వల్లో నేటి యువత తీవ్ర ఒత్తిడికి గురై చనిపోతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం కూడా అందుకు కారణం కావచ్చు. నేటి చదువులు ఓటమిని తట్టుకుని నిలబడే పరిస్థితులని నేర్పుతున్నాయా? భయం లేకుండా నాలుగు మాటలు ధైర్యంగా మాట్లాడం నేర్పుతున్నాయా? ఐ.ఐ.టి లో సీటు వచ్చినా చదవలేక పోయినప్పటికీ, ఇన్ఫోసిస్ పెట్టి వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న నారాయణమూర్తి గురించి నేటి తరానికి చెప్పలేకపోతున్నామా? ఎటువంటి సదుపాయాలు లేని రోజుల్లోనే, తీవ్ర వివక్షకు గురైనప్పటికీ, అనేక డిగ్రీలు పొందిన అంబేద్కర్ మహాశయుడి గురించి చెప్పలేకపోతున్నామా? విద్యలో విలువల బోధన ముఖ్యం. ఇక్కడ బోధించిన విలువలే తర్వాత వారి వారి రంగాల్లో అమలు చేస్తారు. ఆత్మవిశ్వాసంతో ఉండటం, ఎదుటివారి విజయాన్ని అంగీకరించగల్గడం, భావోద్వేగాలని అవసరమైన మేరకు వినియోగించుకోవడం, ఓటమిని తట్టుకోగల్గడం వంటి విషయాలు నేర్పడం నేడు అత్యంత అవసరం. దీనికోసం సమగ్రమైన విద్యావిధానం అవసరం. అందుకు ఉపాధ్యాయులే కంకణం కట్టుకోవాలి.

**యమ్.రామ్ ప్రదీప్**
**తిరువూరు, 9492712836**

# కరోనా మూడో వేవ్ ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి..



భారతదేశంలో థర్డ్ వేవ్ రావడం తథ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది సెప్టెంబర్ - అక్టోబర్ నెలల్లో రావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అప్పటిలోగా వీలైనంత మందికి వ్యాక్సిన్లు వేయాల్సిన అవసరం ఉంది. థర్డ్ వేవ్ ను ఎదుర్కొనేందుకు దేశం పూర్తిగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు నెలల్లో రానున్న కరోనా థర్డ్ వేవ్ ప్రభావం మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి ఏమిటంటే? అందరికీ వ్యాక్సిన్ ఇవ్వడం, కోవిడ్ పరీక్షలు చేయడం, కోవిడ్ నిబంధనలు పాటించడం కీలకమన్నారు. రెండోదశ కేసులు తగ్గుతున్నాయని ప్రభుత్వాలు పరీక్షలు చేయడం తగ్గిస్తే అసలుకే మోసం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూడోదశకు ఇంకా సమయం ఉన్నందున సెకండ్ వేవ్ తప్పులు పునరావృతం కాకుండా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో కోవిడ్ రెండవ అల తగ్గుతూ ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. జూన్ చివరి నాటికి ఈ అల తగ్గుముఖం పెట్టవచ్చునని అక్టోబర్, నవంబర్ నెలల మధ్యలో కోవిడ్ కేసుల సంఖ్య ఉధృతమై మూడవ అలగా రాబోతుందని వైద్యరంగ పరిశోధకులు మరియు శాస్త్రవేత్తలు. అభిప్రాయపడుతున్నారు. మూడవ అల చిన్నపిల్లలపై చాలా తీవ్రమైన ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెండవ అలలో మన రాష్ట్ర ప్రజలు పడిన వర్ణనాతీత సమస్యలను, మన ఆరోగ్య రంగంలో జరిగిన లోపాలను దృష్టిలో ఉంచుకొని మూడవ అలను కట్టడి చేయడానికి మరియు మెరుగైన వైద్యం అందించడానికి వైద్య నిపుణులు అనేక సూచనలు చేస్తున్నారు. వీటిని పరిగణనలోనికి ప్రభుత్వం తీసుకొని కరోనా మూడో అలను ధీటుగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. వైద్య నిపుణులు చేస్తున్న సూచనలు ఏమిటంటే? రెండో దశ కోవిడ్ ప్రాణ నష్టం మూడో దశలో జరగకుండా మూడో దశ కోవిడ్ పై తగిన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. రాష్ట్రంలో నిష్ణాతులైన చిన్నపిల్లల వైద్య నిపుణులు, నవజాత శిశు వైద్య నిపుణుల్ను, ఎపిడెమాలజీస్టులు, మైక్రోబయాలిజిస్టులు, ప్రివింటెవ్ మెడిసిన్ నిపుణులు, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ లు, పీడియాట్రిక్ పల్మనాలజిస్ట్ లు, ఇంటెన్సివ్ కేర్ నిపుణులతో కూడిన విస్తృత కమిటీని నియమించాలి. ఈ కమిటీతో అత్యవసర సమావేశమై రెండో దశ కోవిడ్ అనుభవాలను పరిగణనలోకి తీసుకొని, మూడో దశ ప్రమాదాన్ని నివారించేందుకు అవసరమైన ఆస్పత్రులను, ఆక్సిజన్, ఆక్సిజన్ పడకలను, మందులను, చిన్న పిల్లలకు అవసరమైన వెంటిలేటర్లను సిద్ధం చేయాలి. రాష్ట్ర స్థాయి కమిటీ సూచనలు అమలుచేసేలా జిల్లా, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలను వైద్యులు మరియు రెవెన్యూ వారితో ఏర్పాటుచేయాలి. కోవిడ్ నియంత్రణకు గ్రామ స్థాయిలో పంచాయతీలను భాగస్వాములను చేయాలి. పిల్లలకు ప్రత్యేక ఆస్పత్రులు, పడకలు ఏర్పాటుచేయాలి. ఆస్పత్రుల ప్రాంగణం ఆహ్లాదకరంగా వుండేలా, ఆస్పత్రుల్లో పిల్లలతో పాటు సంరక్షులకు ఇబ్బందిలేకుండా తగిన సౌకర్యాలు సమకూర్చాలి. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న 30 పడకలలో 10 పడకలను చిన్నపిల్లల వైద్యం కోసం సన్నద్ధం చేసుకోవాలి. వైద్య రంగం మొత్తాన్ని చిన్నపిల్లల కోవిడ్ చికిత్స అంశాలపై ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలి. 18 ఏళ్ల వయసు పైబడిన వారందరికీ వ్యాక్సిన్ వేయించే పనిని వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలి. పిల్లలు వ్యాధి బారిన పడితే వైద్యం కొరకు పిల్లల తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ రోగి పక్కన ఉండవలసిన పరిస్థితి వస్తుంది. అందుకనే వీరికి ముందుగానే టీకా వేస్తే వ్యాధి వ్యాప్తిని చాలావరకు తగ్గించవచ్చు. 45 ఏళ్ళు దాటిన వారందరికీ వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి. బడికి వెళ్లే పిల్లలు వ్యాధి బారిన పడకుండ బడులలో, కాలేజీలలో పనిచేసే ఉద్యోగులందరినీ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి వారందరికీ కరోనా టీకాలను వేయించిన తరువాతనే పాఠశాలలు మరియు కాలేజీలను పునఃప్రారంభించాలి. జిల్లాకొక చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి. కోవిడ్ రోగికి అందించే నర్సింగ్ కేర్ కు అవసరమైన నర్సులు సరిపోక రోగి బంధువులనే నర్సింగ్ కేర్కు ఉపయోగిస్తున్న విధానాన్ని మానుకొని ఇందుకు అవసరమైన నర్సింగ్ సిబ్బంది ని పెంచుకోవాలి. మూడవ దశలో చిన్న పిల్లలకి ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుందన్న అంచనాలు ఉన్నాయి కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితులలో నర్సింగ్ సిబ్బంది ఇంకా ఎక్కువ మంది అవసరమవుతుంది. కృష్ణపట్నం ఆనందయ్య నాటు మందు కోవిడ్ కు పనిచేస్తున్న్ ఆధారాలు లేవు కాబట్టి దాని వల్ల ఉపయోగం లేదన్న నిజాన్ని ప్రజలకు ప్రభుత్వం తెలియజేయాలి. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి. కోవిడ్ నియంత్రణకు చర్యలు చేపడుతూనే, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలి.

**- వాసిలి సురేష్**
**9494615360**

# నూతన డిఎస్పి వెంకటేశ్వర బాబుని సత్కరించి అభినందించిన భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు

## కరోనా విపత్తులో పోలీసులు అందిస్తున్న సేవలు బహు ప్రశంసనీయం ! భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్



కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:గత సంవత్సర కాలంగా దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి స్వైర విహారం చేస్తూ లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటున్న ఈ విపత్కర పరిస్థితుల్లో పోలీసు అధికారులు పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ కుటుంబాలను సైతం వదిలేసి ఈ లాక్ డౌన్ సమయంలో అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమైన వ ని చారిత్రాత్మకమైన వని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు. 07 06 2021 నాడు మద్దెల శివ కుమార్ నేతృత్వంలో సంఘ నాయకులుఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టి ఈ కరోనా కష్టకాలంలో మానవత్వాన్ని చూపుతూ అంకితభావంతో విశిష్ట సేవలందిస్తున్న కొత్తగూడెం డిఎస్పీ శ్రీ వెంకటేశ్వర బాబును వారి కార్యాలయంలో కలిసి కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ఘనంగా పూలమాలలతో శాలువాలతో సత్కరించి అభినందించి స్వీట్లు తినిపించారు సిబ్బంది కి కూడా స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మద్దెల డిఎస్పి శ్రీ వెంకటేశ్వర బాబు గారితో కొత్తగూడెం లోని లా అండ్ ఆర్డర్ సమస్యలను గురించి చర్చించినారు దళితులపై జరుగుతున్న అరాచకాలు యువత మత్తు పదార్థాలకు బానిసలై కొత్తగూడెం లోని అన్ని ప్రాంతాలలో డ్రగ్స్ ను తీసుకుంటున్న విషయం ఎక్కువ ప్రాంతాలలో గుడుంబా తయారీ అవుతున్న విషయం ఈవ్ టీజింగ్ రౌడీయిజం తదితర అంశాలను గురించి చర్చించారు అంతేకాకుండా కాలేజీలలో చదువుతున్న యువ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి నైతిక విలువలు పెంపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు డీఎస్పీ శ్రీ వెంకటేశ్వర బాబు స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాలన్ని %శీ%టిపై ధ్యానం ఉంచి తప్పకుండా అరికడతామని హామీ ఇస్తూ అందుకు ప్రజల సహకారం మీలాంటి సామాజిక సంస్థల సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కరోనా విపత్తులో చిరస్మరణీయ సేవలు అందిస్తున్న డాక్టర్లకు వైద్య సిబ్బందికి పారామెడికల్ సిబ్బంది కి కూడా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో మద్దెల తో బాటు సంఘ జిల్లా ప్రధానలి లికార్యదర్శి మందా హనుమంతు ఉపాధ్యక్షులు అంతోటి పాల్లి లిగౌరవ సలహాదారులు కౌన్సిలర్ కోలపూడి ధర్మరాజు పొన్నెకంటి సంజీవ రాజు చంద్రగిరిలి లిగోపీచంద్ అర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరోనా నియంత్రణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు

**– చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియంలో సుపర్ స్ప్రెడర్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుపర్ స్ప్రెడర్ వాక్సినేషన్ పక్రియను అర్హులైన ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రజలు వాక్సినేషన్ సేంటర్ లో అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. కోంతమంది వాక్సిన్ వేసుకోవడానికి భయపడుతున్నరని, ఎలాంటి భయం లేకుండా వాక్సిన్ వేసుకోవలన్నారు....ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ధనలక్ష్మి, ఓ.వేంకటేష్, రవిందర్ రెడ్డి, నరేందర్ భల్లా, భవాని, చందానగర్ డాక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వారిని ఆదుకోవడానికి ముందుకు రావాలి: కంజర్ల కృష్ణమూర్తి చారి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ శ్రీ మహంకాళి విశ్వకర్మ సంఘం రామచంద్రపురం అధ్యక్షులు మరియు పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు మరియు కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి తమ ఫౌండేషన్ తరపున లింగంపల్లి పరిసర ప్రాంతంలోని 60 మంది నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు, కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఎన్నో కష్టాలు పడుతూ రోడ్లపై తమ జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి తమ వంతు సహాయంగా అన్నదానం చేశామని, అందరూ కష్టాల్లో ఉన్న వారికి తమ వంతు సహాయాన్ని అందించగలరని అన్నారు,ఈ కార్యక్రమంలో రాజేందర్ చారి, శ్రీ బాలాజీ ఫౌండేషన్ బలరాం, సుభాష్,తరుణ్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలో నిరుపేదలకు వరంగా మారిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : కరోనా కష్ట కాలంలో లో లాక్ డౌన్ వల్ల ఉపాధి లేకపోవడంతో నిరు పేదల ఆకలి బాధలు తీర్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గరీబ్ కళ్యాణ్ యోజన కింద కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం మూడు నెలల వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ అధ్యక్ష్యులు రాజు శెట్టి కురుమ అన్నారు. ఈరోజు రాజు శెట్టి కురుమ అధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప లోని చౌక ధర దుకాణం (రేషన్ షాపు) ని తనిఖీలో భాగంగా బియ్యాన్ని పంపిణీ చేసి జనాలకు గరీబ్ కళ్యాణ్ యోజన పథకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ దళిత మొర్చా అధికార ప్రతినిధి కాంచన కృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్య కుర్మా, కోశాధికారి పి.కౌసల్య, బాలు, స్వాతి స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలందరూ ఒకరోజు సత్యాగ్రహ దీక్ష




బాలపూర్:జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారి వైరస్ ను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెల గూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష ను కాంగ్రెస్ పార్టీ అధినేత ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆదేశానుసారంగా పి సి సి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బీపీ ఎల్ కుటుంబలన్నింటికి కరోనా, బ్లాక్ ఫంగస్ లకు ఉచిత చికిత్స కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలందరూ సోమవారం నాడు ఒకరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం 1 వరకు సత్యాగ్రహ దీక్ష ను చేపట్టారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... కరోనా, బ్లాక్ ఫంగస్ వ్యాధుల ను ఆరోగ్యశ్రీ లో చేర్చి రాష్ట్ర ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కరోనా మహమ్మారి వైరస్ ను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య శాఖను ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాలకు ఎగువ దిగువ మధ్యతరగతి ప్రజానీకానికి కరోనా, బ్లాక్ ఫంగస్ వ్యాధుల నుండి ప్రజలందరూ విముక్తి కై ఉచిత వైద్యాన్ని అందించాలని అన్నారు. కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫ్లోర్ లీడర్ మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు బొక్క భూపాల్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ చల్లా బాల్ రెడ్డి, షాద్నగర్ ఎంపిటిసి శ్రీశైలం, డిసిసి కార్యదర్శి దేవా గోనికృష్ణ, బండి మధుసూదన్ రావు, నల్లమిల్లి ధన్ రాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కిసాన్ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కావలి శ్రీశైలం, జిల్లేడు మండల అధ్యక్షులు చౌదర్ గుడా కావాలి రాజు, ఎక్స్ ఎం పి టి సి షాద్నగర్ తుపాకుల శేఖర్, విద్యాల మాజీ సర్పంచ్ నెహ్రూ, లింగా రెడ్డి గూడెం సర్పంచ్ అశోక్ నవీన్, కాంగ్రెస్ కార్యకర్తలు తిమ్మాపూర్ గెల సుభాష్ రెడ్డి, కర్మాంఘాట్ గోవర్ధన్ రావు, జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి నిమ్మల వెంకటేష్ గౌడ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం



పరిగి 7 జూన్ ప్రజాపాలన ప్రతినిధి : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తానని ప్రకటిస్తూ నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయటం లేదని వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని పాలే పల్లి , గ్రామంలో కొనుగోలు కేంద్రం ముందు రోడ్డుపై వరి ధాన్యం పోసి నిప్పంటించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ , పోలీసులు అక్కడికి చేరుకుని అధికారులతో మాట్లాడి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. మరోపక్క బాస్ పల్లి గ్రామంలో మరో రైతు కృష్ణ తమ ధాన్యం తీసుకోవడం లేదని ఎన్నిసార్లు అడిగినా బస్తాలు లేవని లారీ లో లేవని అధికారులు కాకమ్మ కథలు చెబుతున్నారని రైతు ఐకెపి కొనుగోలు కేంద్రం పైకి ఎక్కి తాడుతో ఉరి వేసుకోవడానికి ప్రయత్నించాడు. దీనితో అక్కడ గ్రామస్తులు అతనికి సర్దిచెప్పి కిందికి దింపారు. రైతు కృష్ణ మాట్లాడుతూ తను చేసిన అప్పులు కట్టలేక తన తల్లి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో చూపించడానికి డబ్బుల్లేక ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు . మరోపక్క వరి ధాన్యం తడిసి ముద్ద అవుతున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎటు చూసినా తమ ధాన్యా%శీ% రోడ్లపై నిలిచిపోయిందని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఒక బస్తా కు 4 కిలోల నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు ధాన్యం ఎక్కడ తడసి పోతుందోనని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లన రైతులు కన్నీరు కారుస్తున్నారు. రైతులను కన్నీరు పెట్టించట%శీ% మంచిది కాదు అని రైతులు మండిపడుతున్నారు. దేవుడు కరుణించిన పూజారి మాత్రం కరుణించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు కరుణించి వర్షాలు బాగా పడి పంటలు బాగా పండిస్తే , ప్రభుత్వం మాత్రం పండించిన ప్రతి వరి గింజ ను కొనుగోలు చేస్తామని చెప్పి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆందోళనలు నిరసనలు రోడ్లపై చేపట్టారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేయాలని రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

## సర్పంచులకు కరోనా టీకా వేయాలి




జన్నారం జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని సర్పంచులు అందరికీ ఎలాంటి వయో పరిమితి లేకుండా ఫ్రంట్ వారియర్స్ గా గుర్తించి కరోన టీకా వేయాలని సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు జిడి గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో అరుణ రాణి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు ప్రతిరోజు ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ప్రజలతో కలసిమెలసి ఉండడం జరుగుతుందని అందుకే సర్పంచులను ఫ్రంట్ వారియర్స్ గా గుర్తించి వారికి ఎలాంటి వయో పరిమితి లేకుండా కరోన టీక వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాల్ రామ్, జక్కు భూమేష్ , గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మండలంలో 15మందికి కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం 280 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 15 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## కరోనాతో రిటైడ్ హెడ్మాస్టార్‌వెంకటేశ్వర్లు మృతి



పాలేరు జూన్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం జిల్లా:-నేలకొండపల్లిమండలంలోని కట్టుకాసారాం గామానికి చెందిన రిటైడ్ హెడ్మాస్టార్ కె.వెంకటేశ్వర్లు (85) కరోనా కాటు కు బలైయ్యారు, కరోనా తో ఖమ్మం హస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు అన్నం పౌండేషన్ వారు అంత్యక్రియలు నిర్వహించారు ఈ అంత్యక్రియల్లో అన్నం పౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు, దస్తగిరి, రవి, బాబ్జాన్, దీపు ల ఆధ్వర్యంలో గ్రామ శివారులో అంత్యక్రియలు నిర్వహించారు.

## భీంరావ్ రాంజీ యూత్ సేవలు ప్రశసంనీయం సర్పంచ్ పుల్లమ్మ



పాలేరు జూన్ 7 ( ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:-నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామంలో కోవిడ్ బాధితులకు భీంరావ్ రాంజీ యూత్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ పేర్కొన్నారు. మండలంలోని కోనాయిగూడెంలో కోవిడ్ బాధితులకు యూత్ ఆధ్వర్యంలో దాతలు కళ్యాణి, నగేష్ దంపతులు సోమవారం మాంసాహారం భోజనంను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కోవిడ్ బాధితుల కోసం యూత్ సభ్యులు గత కొన్ని రోజులు గా అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ రహిత గ్రామం గా తీర్చిదిద్దేందుకు చేస్తున్న పోరాటంలో యూత్ సభ్యులు తన వంతు గా సహకారం అందిస్తున్నారని అన్నారు. సమాజం బాగు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వుల్లోజి శ్రీకాంత్, ఆశా కార్యకర్త చెరుకుపల్లి బేబి, సభ్యులు వుల్లోజి నరసింహారావు. వి.వెంకటేష్,వి. ప్రవీణ్ కుమార్, దండుగల శివ, నలగాటి నాగరాజు, పెంద్ర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన యండిఆర్ ఫౌండేషన్ సభ్యులు

పటాన్చెరు మాజీ సర్పంచ్ యండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు– తులసి లక్ష్మి ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లింగంపల్లిలోని అమ్మానాన్నవృద్ధాశ్రమంలో అలాగే అనాథాశ్రమంలో వృద్ధులకు చిన్న పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మనసున్న మహారాజు,మా ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది అనాథ లకు అండగా నిలిచిన మహనీయులు దేవేందర్ రాజు ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మారెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశిషులు ఉండాలని కోరుకున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో యండిఆర్ ఫౌండేషన్ సమన్వయకర్తలు ప్రవీణ్, ప్రణీత్ పాల్గొన్నారు.



## బంజారా కాలనీలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన లింగాల





మధిర జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ మొదటిగా గుగులోతు మంగ్యా గారి భార్య షావలి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించినారు. అనంతరం రిటైర్డ్ టీచర్ దాది వెంకటేశ్వర్లు గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం %ఎబఅస్త్రఱ% రాములు గారి సతీమణి పుల్లమ్మ గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారుఅనంతరం నూకల ధనలక్ష్మి గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అల్లాబక్షు, హుస్సేన్ బి గార్లు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి రామజోగి గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దానరి రమాదేవి గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బంజారా కాలనీలో జరుగుతున్నటువంటి జర సర్వేను పరిశీలించి, ఇబ్బందిగా ఉన్న వారికి సకాలంలో అందరికీ కిట్లు అందజేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని ఉన్నాను. ఈ కార్యక్రమంలో పట్టణనాయకులు కనుమూరు వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, కౌన్సిలర్ ధీరావత్ మాధవి, రెండో వార్డు కౌన్సిలర్ ఇక్బాల్, 20వ వార్డు కౌన్సిలర్ ప్యారి రాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు, గూగులోతు కృష్ణ, క్రిష్ కిట్టు,వాసు, తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## "సా...గుతున్న నాలా పనులు"



తార్నాక,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మురికి కాలువ నాలా పనులు సంవత్సరం నుండి నడుస్తూనే ఉన్నది. తార్నాక రోడ్ నెంబర్-2 కీమత్ నగర్ కాలని, సామ్ సంగ్ సర్వీస్ సెంటర్ రోడ్డు లోని మురుగు నీరు నాలాను హైదరాబాద్ గ్రేటర్ మున్సిపిలిటీ ప్రతి సంవత్సరం తాత్కాలిక మరమతులు చేసి చేతులు దులుపుకునేది. శాశ్వత ప్రాతిపదికన సిమెంటు స్లాబుతో పనులను గత సంవత్సరం ప్రారంబించారు. నాలా నిర్మాణ పనులను పార్శికంగా చేసి గాలికి వదిలేసినారు. మిగత కాలువను త్రవ్వి వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే దారి విజయ్ డైరీ,కెపాల్ కట్ల దవాఖాన ,మార్కెట్ కు వెల్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం ఆరంభమైనదీ ఇక నాలా రోడ్డుపైన నదిలా పారేరోజు వచ్చింది. నగరంలో మరో నాలా దుర్ఘటన జరిగేవరకు అధికారులు పట్టించుకోరా! అని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మిగిలిపోయిన నాలా పనులను కాంట్రాక్టరు ద్వారా వెంటనే పూర్తిచేయించ వలసినదిగా కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గ తాండూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణ ఇటీవల మరణించినందున సోమవారం నాడు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి సందర్భంలో లోనే మనోధైర్యంతో ధైర్యంగా ముందుకు పోవాలని అన్నారు, సత్యనారాయణ మృతి చెందడం మీ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీకి ఎంతో నష్టం వాటిల్లిందని మనం ఆనష్టాన్ని పూడ్చలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ప్రణయ్, జడ్పీటీసీ సాలిగామ బాణయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆకలి తీర్చిన సన్ చారిటబుల్ ట్రస్ట్




అమీర్ పేట్, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా మహమ్మారి పారదోలేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న లాక్ డౌన్ లో భాగంగా ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు సన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. సోమవారం చాంద్రాయణ గుట్ట,బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర పరిసర ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు కిచిడి, వెజ్ బిర్యానీ , పెరుగు అన్నం, టమోటా రైస్ ప్యాకెట్ లను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ సిటీ కోఆర్డినేటర్ సాబేర్ మీడియాతో మాట్లాడుతూ.... రెక్కాడితే గాని డొక్కాడని వలస కూలీల జీవితాలు లాక్ డౌన్ కారణంగా ఆకలితో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ మేరకు రోడ్డు పక్కన జీవనం కొనసాగించే నిరాశ్రయులైన వృద్ధులకు , యాచకులకు సాధ్యమైనంత వరకు సాయం చేయాలనే సదుద్దేశంతో గత సంవత్సరం లాక్డౌన్ నుంచి నేటి వరకు పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా మాస్క్ దాని ఆవశ్యకతను ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవిష్యత్తులో కూడా అనేక అవేర్నెస్ ప్రోగ్రాంలో చేపడతామని తెలియజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



మధిర జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంసీఎల్పీ నేత స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో డిఎఫ్ నిధుల్లో నుండి 3 లక్షల రూపాయలు మంజూరు చేయగా తొండల గోపారం పంచాయతీ లో గల తోర్లపాడు నందు సిసి రోడ్డు పనిని మొదలు పెట్టడం జరిగింది ఈ పనులు జరుగుతున్న విధానాన్ని మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్ అద్వర్యం లో పరిశీలించారు ఈ కార్యక్రమంలో షేక్ ఖన్నాం సాహెబ్ కాశి బోయిన లక్ష్మణ్ షేక్ ఉద్దండు కాశి బోయిన శ్రీనివాస రావు వేల్పుల సాంబయ్య చేబ్రోలు కృష్ణ వీర వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## మొండితోక సుధాకర్ రావు కు పలువురి పరామర్శ




మధిర ప్రజా పాలన ప్రతినిధి ఏడో తేదీ మధిర మున్సిపాలిటీ పరిధివిశ్రాంత ప్రధానోపాధ్యాయులు, స్వాతంత్ర్య సమరయోధులు,%ు=ా% నాయకులు మొండితోక సుధాకర్ గారి తండ్రి గారైనా కీర్తిశేషులు శ్రీ మొండితోక ప్రేమనందం గారు ఇటీవలే స్వర్గస్తులైన విషయం విదితమే ఈ సందర్భంగా పలువురు నాయకులు, జర్నలిస్ట్ సోదరులు ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు అలాగే మొండితోక సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. వీరిలో సీనియర్ జర్నలిస్టు లు సూర్య %+ు% ,టీవీ5 నాగరాజు, వార్త మధు, ప్రజాపాలన పసుపులేటి నాగేంద్రశ్రీను, శ్రీధర్,మువ్వ రామకృష్ణ,అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు ,దమ్మపేట మండల అధ్యక్షులు దొడ్డ రాజేశ్వరరావు, మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ యన్నం కోటేశ్వరరావు, మర్లపాడు సొసైటీ అధ్యకులు కటికల సీతారామిరెడ్డి, %ఎజూఱ% టౌన్ బెజవాడ రవి,ఊట్ల కొండ, లక్ష్మణ్, %ఖఱంట% జిల్లా అధ్యక్షులు అప్పారావు,శివాలయం మాజీ చైర్మన్ కోమటిడి శ్రీనివాసరావు పలువురు పరామర్శించారు.

## ఒకటవ వార్డులో అభివృద్ధి పనులు



మధిర జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీమధిర మున్సిపాలిటీ అభివృద్ధిలొ భాగంగా ఒకటో వార్డులో సిసి రోడ్ల శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ కమల్ రాజు గారు మరియువార్డు కన్సిలార్ పగిడిపల్లి విజయమ్మ గారు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఒకటో వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ గారు మాట్లాడుతూ ఒకటో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నాగేశ్వరావు గారు ఎంపీపీ లత గారు మున్సిపల్ కమిషనర్ రమాదేవి గారు మున్సిపల్ చైర్మన్ లత గారు హాజరయ్యారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దోర్నాల కృష్ణ గారు,పగిడిపల్లి కాశీ రావుగారు పలు పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## త్వరలో డయోగ్నోస్టిక్ కేంద్రం ప్రారంభం

**నూతన ల్యాబ్ పరిశీలించిన ఎమ్మెల్యే**

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:త్వరలో ప్రారంభం చేయబోతున్న డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రెండు రోజుల్లో డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడారు. సంబంధిత అధికారి గైర్హాజర్ కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశ వర్కర్లతో మాట్లాడి గర్భిణీలకు నెల నెల ఇవ్వాల్సిన టీకాల కోసం ఆరా తీశారు. అనంతరం రాజీవ్ నగర్ కాలనీలో నూతన వంద పడకల ఆసుపత్రిలో జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ కోసం వస్తున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. నూతన వంద పడకల ఆసుపత్రిలో ఆర్ టిపీసిఆర్ ల్యాబ్ కి సంబంధించి ఏర్పాట్లు, సామాగ్రిని తొందరగా సమకూర్చుకోవాలని అన్నారు. నూతన ఆసుపత్రిలో ఓపికి సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి. తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ సురేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ ముత్తాహార్ షరీఫ్, డిఎం అండ్ హెచ్ఓ సుధాకర్ షిండే, డాక్టర్ ప్రదీప్, సిస్టర్ సంధ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మధిర జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీమధిర:ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మధిర మండలం సమితి ఆధ్వర్యంలో మధిర %=ు%కాంప్లెక్స్ వద్దపెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ మండల కార్యదర్శులు బెజవాడ రవిబాబు వూట్ల కొండల్ రావు సిపిఐ మధిర మండల మండల సహాయ కార్యదర్శి చావా మురళి కృష్ణ %ూ×ూఖీ% జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ ఏఐటియుసి మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు సిపిఐ నగర మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ తలారి రమేష్ సిల్వర్ శీను అప్పారావు భద్రం తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు సహాయ సహకారాలు అందించిన కార్పొరేటర్



బాలపూర్, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సమయంలో పుట్టినరోజు వేడుకలను నిరాకరించామని చెప్పిన ఆచార్య పిలుపుమేరకు నిరుపేదలకు సహాయ సహకారాలు అందించిన పసునూరి బిక్షపతి చారి. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 27 వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో తిరుమల హిల్స్ కాలనీ లో సురక్ష ణ అనాథ వృద్ధాశ్రమంలో ఆచారి జన్మదిన వేడుకలు వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వారికి పండ్లు తో పాటు శానిటైజర్, మాస్కులు అందజేశారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ..... జాతీయ బీసీ కమిషన్ సభ్యులు పేదల పెన్నిధి బడుగు బలహీన ఆశాజ్యోతి నా రాజకీయ గురువు ఆచారి జన్మదిన ఉత్సాహాలను నిరుపేదలకు సాయం లో ఆయన పిలుపు మేరకు అనాథ ఆశ్రమం వృద్ధుల మధ్య జరుపుకున్నందుకు మనసుకు ఉల్లాసంగా ఆనందంగా ఉందని అన్నారు. వృద్ధాశ్రమం వృద్ధులు అందరికీ పండ్లు, శానిటైజర్ తో పాటు మాస్కులు ఇచ్చి, ఆశ్రమం వారికి ఏ అవసరాలు ఉన్న తనకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి, ఓబిసి నాయకులు లక్ష్మణ్ చారి, సాయి, గోపాల్, శివ కుమార్ చారి, కాలనీ అధ్యక్షుడు జనార్ధన్ చారి, ట్రైజరర్ శ్రీనివాస్ చారి, కలకొండ శ్రీనివాస చారి, శ్రీనివాస్ చారి, వెంకటష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బిసి నోట్‌బుక్



# ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో సమానావకాశాలు

**ఆర్టికల్ 31బి: న్యాయ సమీక్ష పరిధినుంచి మినహాయించిన శాసనాలు**

**(ఈ ఆర్టికల్ 31బి చాలా ముఖ్యమైనది. 9వ షెడ్యూల్ ఈ ఆర్టికల్ ద్వారానే కొనసాగుతున్నది.)**

కొన్ని శాసనాలు న్యాయ సమీక్షలకు అతీతంగా కొనసాగుతాయి. దేశ సరిహద్దులు, రాష్ట్రాల ఏర్పాటు మొదలైన వాటి గురించిన రాజ్యాంగంలోని 1,2,3,4 ఆర్టికల్స్ న్యాయ సమీక్ష పరిధిలోకి రావు. వాటిని రాజ్యాంగ సవరణలుగా భావించడానికి వీలులేదు. అలా సామాజిక న్యాయం కోసం, సామాజికన్యాయం కాలానుగుణంగా సాధించడం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను ఆసరా చేసుకుని వాటిని వ్యతిరేకించే అవకాశాల నుండి 31బి ప్రత్యేక రక్షణ కల్పిస్తుంది. 31బి ద్వారా 9వ షెడ్యూలులో చేర్చబడిన రాజ్యాంగ సవరణలు, శాసనాలు సజావుగా ప్రభుత్వాలు కాలానుగుణంగా పనిచేయడానికి సామాజిక న్యాయం, సామాజిక మార్పుకు దోహదం చేయడానికి ఉద్దేశించి 31బి ఏర్పాటు చేయడం జరిగింది. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టినపుడు కోర్టులు తొలుత కొట్టివేశాయి. దానితో రాజ్యాంగాన్ని సవరించి 31బిలో చేర్చి 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని చేర్చడం జరిగింది. 69శాతం రిజర్వేషన్లు రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి తమిళనాడు చట్టం 45/94 అని పేర్కొనడం జరిగింది. 45/94 చట్టానికి 9వ షెడ్యూల్, 31బి ఆర్టికల్ మినహాయింపునిస్తుంది. న్యాయస్థానం కొట్టివేయకుండా రక్షణ కల్పిస్తున్నది. భూ సంస్కరణ చట్టాలను న్యాయస్థానాలు అదే పనిగా కొట్టివేయడం వలన అలాంటి అనేక చట్టాలను 9వ షెడ్యూల్‌లో చేర్చి ఆ చట్టాలను న్యాయ సమీక్ష నుండి మినహాయించడం జరిగింది. ఇలా ఎప్పటికప్పుడు న్యాయస్థానాలు సమీక్షలో ప్రభుత్వ కార్యకలాపాలలో న్యాయ సమీక్షలు అడ్డంకిగా మారాయి. ఆయా చట్టాలపై న్యాయ సమీక్ష చేయకుండా మినహాయించి, రక్షణ కల్పించడం జరుగుతున్నది. ఇదే పద్ధతిలో పార్లమెంటు ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు పెంచుకోవడాన్ని న్యాయ సమీక్ష నుండి మినహాయింపు ఇస్తూ 50 శాతం పరిమితిని తొలగించి 31బి, 9వ షెడ్యూలులో చేర్చి ఉండాల్సింది. ఇప్పటికైనా, ఎప్పటికైనా పార్లమెంటు ఈ రాజ్యాంగ సవరణ చేయక తప్పదు. ఈ రాజ్యాంగ సవరణ ఎప్పుడో చేసి ఉంటే దేశం నాలుగు రెట్లు అభివృద్ధి చెంది ఉండేది.

9వ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని చట్టాలు, వాటిలోని అంశాలు ఏవైనా రాజ్యాంగ శాసనానికి భిన్నంగా ఉన్నప్పటికి శాసనబద్ధమైనవిగానే భావించాలి. వీటిలో వేటినైనా కోర్టులు రద్దుపరచినా అవి రద్దు అయినట్లు భావించరాదు. 9వ షెడ్యూల్‌లో ఉదహరించిన చట్టాలు వాటికి సంబంధించిన శాసనసభలు ఉపసంహరణ లేక మార్పులు చేసేదాక అమలులో ఉంటాయి.

ఆర్టికల్ 31బి, ప్రజల అవసరాల కొరకు రాజ్యాంగ ఆశయాల స్ఫూర్తితో పార్లమెంట్ చేసిన చట్టాలు ఏవైనా ప్రాథమిక హక్కులకు భంగకరంగా ఉన్నా, వాటికి ఆమోదం, అమలుకోసం 9వ షెడ్యూల్ జాబితాలో చేర్చటం, ఆమోదం అను ప్రక్రియ ద్వారా రక్షణ కల్పించింది. కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ. ఏఐఆర్ 1973, ఎస్‌సి 1461, దత్తాత్రేయ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర. ఏఐఆర్ 1989, ఎస్‌సి, 1798.

**ఆర్టికల్ 31సి: ఆదేశిక సూత్రాల లక్ష్య సాధనకై చేయబడిన శాసనాలకు రాజ్యాంగ రక్షణ**

13వ ఆర్టికల్‌లో ఏమి పేర్కొనబడినప్పటికి, 39వ ఆర్టికల్‌లో (బి) మరియు (సి) క్లాజులలో ఉదహరింపబడిన లక్ష్య సాధనకు సంబంధించి చేయబడిన కొన్ని శాసనాలు 14 లేక 19 ఆర్టికల్‌లోని ప్రాథమిక హక్కులను హరించేవిగా ఉండవచ్చు. లేక వాటి పరిధిని కుదించవచ్చు. లేక ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉండవచ్చు. అయినప్పటికి అటువంటి శాసనాలు చెల్లుబాటు అవుతాయి. అటువంటి శాసనాలను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించు అధికారం న్యాయస్థానాలకు ఉండదు. అయితే, ఈ అంశానికి సంబంధించి ఒక రాష్ట్ర శాసనసభ ఒక శాసనం రూపొందించినట్లయితే, ఆ శాసనానికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించితేనే ఈ ఆర్టికల్ వర్తిస్తుంది. (25వ రాజ్యాంగ సవరణ ద్వారా 1971లో ఈ ఆర్టికల్ చేర్చబడింది).

**వివరణ:**

**అడ్వాన్స్ థింకింగ్‌ను ఆచరణను అడ్డుకునే సంప్రదాయాలు**

'ద గుడ్ ఈజ్ ఎనిమి ఆఫ్ ద బెస్ట్' అని 2008లో ఒక విశ్లేషణాత్మక పుస్తకం వెలువడింది. రాజ్యాంగం ఘనీభవించినప్పుడు, కొన్ని వర్గాలు ఎక్కువ అందుకునే సౌలభ్యం వల్ల అలాంటి ఆర్టికల్స్‌ను పదే పదే నొక్కి చెప్తారు.అలా ప్రాథమిక హక్కుల ప్రాదాన్యతను పదే పదే ప్రస్తావిస్తారు. విచిత్రమైన విషయం అంటే ప్రాథమిక హక్కుల కోసం న్యాయ స్థానాలకు వెళ్ళవచ్చు. కాని భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలైన ఆదేశిక సూత్రాల అమలుకోసం న్యాయ స్థానాలకు వెళ్లే అవకాశం లేదు. వాస్తవానికి ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కుల కన్నా మౌలికమైనవి. అందువల్ల ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కుల పేరిట అడ్డం పడినట్టి ప్రాథమిక హక్కులకు, న్యాయ స్థానాలకు పరిమితి విధిస్తు న్యాయ స్థానం పరిది నుంచి మినహాయించారు. ఇలాంటి పరస్పర వైరుధ్య స్థితిని అధిగమించడానికి మనిషి ప్రాథమికం, మానవీయత ప్రాథమికంగా భావించి అందుకు లోబడే హక్కులు స్వేచ్ఛలు ఉండాలని సవరణలు చేయడం జరుగుతున్నది.

31బి, 9వ షెడ్యూల్డ్ వలెనే 31సి ద్వారా రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల లక్ష్య సాధన కోసం చేసిన చట్టాలకు రక్షణ కల్పించబడింది. ప్రాథమిక హక్కుల పేరిట న్యాయస్థానాలకు వెళ్ళి సామాజిక న్యాయంను, సామాజిక మార్పు కోసం ఆదేశిక సూత్రాల లక్ష్యాల కోసం చేసే శాసనాలను వ్యతిరేకించే సామాజిక వర్గాలను నియంత్రించడానికి, న్యాయస్థానాల వల్ల నూతన శాసనాలని ప్రభుత్వాల పనిని అడ్డుకోవడానికి చేసే ప్రయత్నాలను నిరోధించడానికి ఈ ఆర్టికల్ 31సి రక్షణ కల్పిస్తున్నది. అనేక న్యాయపరమైన తీర్పులకు విసిగిపోయి రాజ్యాంగం అమలులోకి వచ్చిన 21 సంవత్సరాలకు ఈ 31సి ఆర్టికల్ చేర్చబడింది.

**ఆర్టికల్ 31డి: దేశద్రోహ చర్యల నివారణకు నిర్దేశింపబడిన శాసనములకు రాజ్యాంగ రక్షణ**

ఈ ఆర్టికల్ ఇందిరాగాంధీ పరిపాలనా కాలంలో 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా 1977లో చేర్చబడింది. అయితే, ఒక సంవత్సరంలోనే 1979లో జనతా పార్టీ ప్రభుత్వం 43వ రాజ్యాంగ సవరణలో భాగంగా ఈ అధికరణాన్ని తొలగించింది.

**ఆర్టికల్ 32 -35: ప్రాథమిక హక్కుల పరిరక్షణ మార్గాలు:**

1) రాజ్యాంగంలోని ఈ విభాగం ద్వారా ప్రజలకు సంక్రమింప జేయబడిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు, సమయోచితమైన రీతిలో సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. రాజ్యాంగం ఈ మేరకు హామీ ఇస్తుంది.

2) ప్రాథమిక హక్కులను అమలు చేయుటకు సంబంధించి సమయోచితమైన ఉత్తర్వులను జారీ చేయు అధికారం సుప్రీం కోర్టుకు ఉంటుంది. సుప్రీం కోర్టు ఆ క్రమంలో ఆదేశాలనుగాని, ఉత్తర్వులనుగాని, లేక హెబియస్ కార్పస్, మాండమస్, కో-వారంటో, సర్షియోరరి, ప్రొహిబిషన్ వంటి రిట్ ఆదేశాలను గాని జారీ చేయవచ్చు.

3) ఈ ఆర్టికల్స్‌లోని (1) మరియు (2) క్లాజులలో ఏమి పేర్కొనబడినప్పటికి, క్లాజు (2) క్రింద సుప్రీం కోర్టుకు గల అధికారాలను మరేదైనా హైకోర్టుకు కూడా సంక్రమింపచేస్తూ శాసనము చేయు అధికారం పార్లమెంటుకు కలదు.

4) ఈ రాజ్యాంగంలో సూచించబడిన విధంగా తప్ప, మరొక విధంగా ఈ ఆర్టికల్‌లో ప్రాథమిక హక్కుల పరిరక్షణా హక్కును తీసివేయరాదు.

**ఆర్టికల్ 32ఎ: శాసనాల రాజ్యాంగ బద్ధతను 32వ ఆర్టికల్ క్రింద ప్రశ్నించరాదు.**

32వ ఆర్టికల్ యొక్క పరిధిని, ప్రభావాన్ని కుదించేందుకు ఉద్దేశింపబడిన ఈ ఆర్టికల్ శ్రీమతి ఇందిరాగాంధీ పరిపాలనా కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో చేర్చబడింది. జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1978లో జరిగిన 43వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ఆర్టికల్ తొలగించబడింది.

**ఆర్టికల్ 33: ప్రాథమికహక్కులను రక్షణ దళాలకు నిరాకరించు హక్కు పార్లమెంటుకు ఉంటుంది.**

**ఆర్టికల్ 34: మార్షల్ లా ఉంటే ప్రాథమిక హక్కులు ఉండవు.**

**ఆర్టికల్ 35: కొన్ని ప్రాథమిక హక్కులకు సంబంధించి శాసనాలను చేయడంలో పార్లమెంటు అధికారాలు**

రాజ్యాంగంలో ఏమి పేర్కొనబడినప్పటికీ,

ఎ) ఈ క్రింది అంశాలకు సంబంధించి శాసనాలను పార్లమెంటు రూపొందించాలి.

i) 16వ ఆర్టికల్‌లోని క్లాజు (3)లోని అంశాలు, 32వ ఆర్టికల్‌లోని క్లాజు (3)లోని అంశాలు, 33, 34 ఆర్టికల్‌లోని అంశాలు.

ii) రాజ్యాంగంలోని ఈ విభాగం క్రింద (ప్రాథమిక హక్కులకు సంబంధించి) శిక్షార్హమైన వాటికి సంబంధించి శిక్షా పరిమితిని నిర్ధారించడం.

ఈ రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే క్లాజు (2)లో ఉదహ రింపబడిన శిక్షా కాలానికి సంబంధించి శిక్షా పరిమితిని నిర్ధారించడం.

ఈ రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే క్లాజు (ii)లో ఉదహరింప బడిన శిక్షా కాలానికి సంబందించి తగు శాసనాలను పార్లమెంటు రూపొందించాలి.

బి) పైన ఉదహరింపబడిన క్లాజు (i)లోని అంశాలకు సంబంధించిగాని, లేక క్లాజు (ii)లో ఉదహరింపబడిన శిక్షలకు సంబంధించిగాని ఈ రాజ్యాంగం అమలులోకి రాక పూర్వం నుండి కొనసాగుతున్న శాసనాలు యధాతధముగా కొనసాగుతాయి. అయితే, 372 ఆర్టికల్ క్రింద వాటికి మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవచ్చు, సదరు శిక్షలకు సంబంధించి పాత శాసనాలను, పార్లమెంటు సవరించేదాక, లేక మార్పు వరకు, లేక రద్దు చేసేదాక పాత శాసనాలే కొనసాగుతాయి.

**వివరణ:** అమలులో ఉన్న శాసనం (లా ఇన్ ఫోర్స్) అనే పదానికి సంబంధించి 372వ ఆర్టికల్‌లోని అర్థమే ఈ ఆర్టికల్‌కు అన్వయిస్తుంది. రాజ్యాంగంలో పేర్కొనబడిన ఆర్టికల్స్ సమర్ధవంతంగా అమలు చేయడానికి అవసరమైన శాసనాలు ఉండాలి. అటువంటి శాసనాలను రూపొందించుట పార్లమెంటు బాధ్యత. కేంద్ర ప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే ప్రతి శాసనం, నిబంధన, రెగ్యులేషన్, ఉత్తర్వు, నోటిఫికేషన్ అయినా తప్పనిసరిగా రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలి. ఇది ఒక సాధారణ సూత్రం కాని, ఈ 31బి, 31సి ఆర్టికల్స్‌కు ఒక ప్రత్యేకత ఉంది. అదేమిటంటే, కొన్ని ప్రాథమిక హక్కులకు సంబంధించి తక్షణమే చట్టాలను చేయవలసి ఉన్నందున ఈ ఆర్టికల్ ప్రవేశపెట్టబడింది. ఈ ఆర్టికల్‌లోనే ఆ విషయం స్పష్టం చేయబడింది. 16వ ఆర్టికల్‌లోని క్లాజు (3), (4) ఉద్యోగాలలో రిజర్వేషన్‌కు సంబంధించినది.

32వ ఆర్టికల్‌లోని క్లాజు (3) రిట్లను జారీ చేసే అధికారాలను హైకోర్టులకు సంక్రమింపచేయటానికి సంబంధించినది. 33వ ఆర్టికల్ మార్షల్ లా విధింపుకు సంబంధించినది. ఈ అంశాలపై శాసనాలను రూపొందించే అధికారం ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఉన్నది. రాష్ట్ర శాసనసభలకు లేదు. అదేవిధంగా కొన్ని ప్రాథమిక హక్కుల ఉల్లంఘన లేక నిరాకరణ శిక్షార్హం. ఉదాహరణకు 17వ ఆర్టికల్ అంటరాని తనాన్ని నిషేధించింది. అయినా ఎవరైనా అంటరాని తనాన్ని పాటిస్తే అది శిక్షార్హం. అయితే, ఎంత శిక్ష విధించాలో ఆ ఆర్టికల్‌లో లేదు. అందువల్ల అందుకు సంబంధించిన శాసనాలను రూపొందించే అధికారాన్ని పార్లమెంటుకు ఈ ఆర్టికల్ సంక్రమింపచేసింది. 1985లో ఉవ్వెత్తున ఎగిసి దేశవ్యాప్తంగా కదిలించిన కారంచెడు ఉద్యమం వల్ల 1989లో పార్లమెంట్ ఎస్సీ అత్యాచార నిరోధక చట్టంతో శిక్షణలను నిర్ణయించడం జరిగింది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## కరోనాతో మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియలు

జూలూరుపాడు, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:జూలూరుపాడు మండల సిపిఐ పార్టీ నాయకులు ,సమాజ సేవకులు షేక్ నాగుల్ మీరా, షేక్ సమీర్ ,పగడాల అఖిల్ ,షేక్ ఖాసిం, రాసురి కిరణ్ పవన్, సోమవారం ఉదయం పీపీఈ కిట్లుధరించి అంత్యక్రియలు నిర్వహించారు. బద్రు కరోనా బారిన పడి కొన్ని రోజులుగా ఖమ్మం లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్వగ్రామమైన పడమటి నర్సాపురం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఎవరూ సాహసించ లేక పోవడంతో స్థానిక సర్పంచ్ కట్రం మోహనరావు, లేళ్ళ గోపాల్ రెడ్డి లు నాగుల్ మీరా కు సమాచారం అందించారు. నాగుల్ మీరా అతని సహచరులు వెంటనే స్పందించి పడమటి నరసాపురం వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఎంతో ధైర్యంతో అంత్యక్రియలు నిర్వహించిన నాగుల్ మీరా అతని సహచరులను గ్రామ సర్పంచ్ మోహన్ రావు, గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యులు అభినందించారు.



## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

**దిగ్విజయం గా 24 వ రోజున అన్నవితరణ కార్యక్రమం**



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:కొవిడ్ 19 నియంత్రణ లో బాగంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిన లాక్ డౌన్ వల్ల ఆకలితో ఉన్న అన్నార్తులకు, యాచకులకు భోజనం అందించాలనే ఉద్దేశంతో మన "భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో 14/05/21 శుక్రవారం నుండి మొదలు పెట్టిన అన్న ప్రసాద వితరణ హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ చింతలపాటి సుబ్బరాజు శ్రీమతి వెంకటలక్ష్మి శ్రీ చింతలపాటి మనోహర్ శ్రీమతి సౌజన్య దంపతులు ఆర్థిక సహకారం తో నేడు అనగా 07-06-21 నాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నప్రసాద పాకెట్స్ ఆలయ ప్రాంగణంలో అన్నార్తులకు ,ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ ఐసోలేషన్ వార్డ్ లో అదే విధంగా పలు ప్రాంతాల్లో ఉన్న సుమారు 200 మందికి (అన్నం, కూర, సాంబార్, పెరుగు మరియు మంచినీటి పాకెట్స్) తో కూడిన అన్నప్రసాద పాకెట్స్ అందించడం జరిగింది. మొదటి లాక్ డౌన్ సమయం లో 68 రోజులు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదే విధంగా ప్రతి రోజూ లానే ఇవ్వాళ కూడా బీపీఎల్ రోడ్, మణుగూరు రోడ్ లో సంచరించే వానర జాతికి అందిస్తున్న ఆహారం, పళ్ళు అందించడం జరిగింది. వానర( కోతి) జాతికి అందిస్తున్న ఆహారానికి సంబంధించి మీ వంతు సాయం గా మీ వద్ద ఉన్న ముడి బియ్యం ఆలయానికి అందజేయాలని కోరుకుంటున్నాము.ఈ రోజు కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు సీ హెచ్ ఎన్ ఎస్ ఎస్ శర్మ , శీలం మల్లా రెడ్డి, పీ వీ రావు, సాయిరాం, రావూరి రాంపండు, మోహన్, సురేష్, పిల్లా మణికంత, లక్ష్మణ పాల్గొన్నారు.వేసవి కాలం వచ్చి ఎండలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి ఎండ వేడిమికి ఇబ్బంది పడే వృద్దులకు మజ్జిగ ఇవ్వాలనే ఉద్దేశంతో 24-03-21 నుండి సరోజిని వృద్ధాశ్రమం వారికి పెరుగు ఇవ్వడం జరుగుతుంది.




## పల్స్ ఆక్సీమీటర్ ఉచితంగా అద్దెకు


మహబూబాద్,జూన్ 07, ప్రజాపాలన ప్రతినిధి:"పల్స్ ఆక్సిమీటర్‌ను ఉచితంగా అద్దెకు తీసుకోండి" అనే కార్యక్రమాన్ని దంతాలపల్లి గ్రామ సర్పంచ్ దర్శనాల శుష్మిత ప్రారంభిచారు.ఇందులో ఒక కోవిడ్ రోగి పల్స్ ఆక్సిమీటర్ తీసుకొని అవసరమైన విధంగా ఇంటిలోనే క్రమం తప్పకుండా తనిఖీ చేయవచ్చు మరియు కోలుకున్న తర్వాత మనకు తిరిగి ఇవ్వడం తిరిగి రావాలి.శానిటైజేషన్ చేసిన తరువాత ఈ పల్స్ ఆక్సిమీటర్ మరియు ఇతర కోవిడ్ పాజిటివ్ కేసులకు పున పంపిణీ అవుతుంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, %జనూ% బాలాజీ,. %వీూంజ% యకన్న హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు,చలపతిరావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామ్ తో దిగ్గజ ఓటీటీ చర్చలు జరుపుతోందా..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత అక్కినేని ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు ఓటీటీ వరల్డ్ లో కూడా సత్తా చాటుతోంది. తెలుగు డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ 'ఆహా' కోసం 'సామ్ జామ్' అనే టాక్ షో కి హోస్టింగ్ చేసిన సామ్.. పలువురు సెలబ్రిటీలను తనదైన శైలిలో ఇంటర్వ్యూలు చేసి అలరించింది. ఈ క్రమంలో ఇప్పుడు 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సమంత. దర్శకద్వయం రాజ్ %డ% డీకే రూపొందించిన ఈ సిరీస్ లో సామ్ 'రాజీ' అనే ఎల్టీటీఈ సభ్యురాలిగా నటించింది. ఇందులో సమంత నటనకు అన్ని వర్గాల ఆడియన్స్ నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఛాలెంజింగ్ రోల్ లో డీ గ్లామరస్ గా కనిపించిన సామ్.. యాక్షన్ సీన్స్ లోనూ అదరగొట్టింది. 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో ఇప్పుడు నేషనల్ వైడ్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఇప్పుడు ఆమెతో మరికొన్ని వెబ్ సిరీస్ లు రూపొందించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రముఖ ఓటీటీ సంస్థలు సమంత డేట్స్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ కూడా సామ్ తో సంప్రదింపులు జరుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఆమె సైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే పాన్ ఇండియా స్థాయిలో ఓ వెబ్ సిరీస్ చేయాలని నెట్ ఫ్లిక్స్ ప్లాన్ చేస్తోంది. తెలుగు వెబ్ కంటెంట్ విషయంలో నెట్ ఫ్లిక్స్ పెద్దగా ఆట్టుకోలేకపోయిందనే చెప్పాలి. దిగ్గజ ఓటీటీ నుంచి మొట్టమొదటి తెలుగు ఆంథాలజీ సిరీస్ 'పిట్టకథలు' నిరాశపరిచింది. దీంతో ఇప్పుడు టాలీవుడ్ పాపులర్ స్టార్స్ తో సిరీస్ లు రూపొందించాలని చూస్తోందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు సామ్ తో సంప్రదింపులు జరుపుతున్నారని టాక్ నడుస్తోంది.

## సిగరెట్ తాగుతున్న ఫోటో షేర్ చేసిన డార్లింగ్ బ్యూటీ..!



'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రద్ధా దాస్. 'ఆర్య 2' 'డార్లింగ్' 'నాగవల్లి' 'మొగుడు' 'గుంటూరు టాకీస్' వంటి సినిమాల్లో నటించినా సెకండ్ హీరోయిన్ కే పరిమితయింది. ఈ క్రమంలో బాలీవుడ్ లో అడుగుపెట్టి 'లాహోర్' 'దిల్ తో బచ్చా హై జీ' 'జిద్' 'లక్కీ కాబూతర్' 'గ్రేట్ గ్రాండ్ మస్తీ' వంటి చిత్రాల్లో నటించింది. తెలుగు కన్నడ మలయాళ హిందీ బెంగాలీ చిత్రాన్ని నటించిన శ్రద్ధా కు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే చెప్పాలి. అందాల ఆరబోతకు ఎలాంటి అడ్డు చెప్పకపోయినా అమ్మడికి అదృష్టం కలిసి రాలేదు. కాకపోతే వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి శ్రద్ధ ప్రయత్నిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే రీసెంటుగా 'ఏక్ మినీ కథ' సినిమాలో మినీ రోల్ లో నటించి మెప్పించింది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే శ్రద్ధాదాస్.. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. హాట్ హాట్ పోజులతో కుర్రకారు మతి పోగొడుతుంది. అయితే తాజాగా సిగరెట్ తాగుతున్న ఓ ఫోటోని పోస్ట్ చేసి షాక్ ఇచ్చింది శ్రద్ధ. ఇన్స్టాగ్రామ్ లో సిగరెట్ కాలుస్తున్న ఫోటోను షేర్ చేసిన శ్రద్ధాదాస్.. ఇది వర్కింగ్ స్టిల్ గా పేర్కొంది. 'ఐరనీ ఏమిటంటే నేను ధూమపానాన్ని ద్వేషిస్తున్నాను. కానీ నటిగా మారినప్పుడు నచ్చకపోయినా సరే అన్నీ చేయాల్సిందే' అని శ్రద్ధగా పోస్ట్ పెట్టింది. పొగతాడం ఆరోగ్యానికి హానికారం అంటూ ఓ క్యాప్షన్ ను కూడా జోడించింది. అయితే ఇది నిజంగా సిగరెట్ యేనా లేదా డమ్మీనా అని ఓ నెటిజన్ ప్రశ్నించగా.. 'లేదు. ఇది నిజం సిగరెట్' అని రిప్లై ఇచ్చింది. నిజానికి శ్రద్ధాదాస్ నటించిన చాలా వరకు సినిమాల్లో ఆమె పాత్ర ప్రకారం పొగ త్రాగుతూనే కనిపిస్తుంది. ఇకపోతే ప్రస్తుతం కన్నడలో 'కోటిగొబ్బ 3' చిత్రంలో నటిస్తున్న శ్రద్ధాదాస్.. తెలుగులో 'అర్ధం' 'నిరీక్షణ' వంటి సినిమాల్లో నటిస్తోంది.

## జెర్సీ దర్శకుడు చరణ్ కంటే ముందే దేవరకొండతో?



జెర్సీ చిత్రంతో ఎమోషనల్ డ్రైవ్ ఉన్న కథల్ని నేచురల్ వేలో నడిపించగల సమర్థుడిగా నిరూపించుకున్నాడు గౌతమ్ తిన్ననూరి. ప్రస్తుతం ఈ సినిమాని బాలీవుడ్ లో షాహిద్ కపూర్ లాంటి పెద్ద స్టార్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా పూర్తవ్వకముందే గౌతమ్ తిన్ననూరి రామ్ చరణ్ కి కథ వినిపించారు. ఆ స్క్రిప్ట్ రెడీ అవుతోంది. తదుపరి విజయ్ దేవరకొండకు కూడా స్క్రిప్ట వినిపించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసింది. జెర్సీ దర్శకుడితో సినిమాలు చేసేందుకు హీరోలు చాలా ఆసక్తిగానే ఉన్నా వెంట వెంటనే సెట్టవ్వడం లేదు. విజయ్ కి పూర్తి స్క్రిప్ట వినిపించేందుకు అతడు రెడీ అవుతున్నాడట. ప్రస్తుతం దేవరకొండ పాన్ ఇండియా మూవీ లైగర్ లో నటిస్తున్నాడు. ఇది సక్సెసైతే అతడి స్టార్ డమ్ మరో లెవల్ ని టచ్ చేస్తుంది. గౌతమ్ తిన్ననూరి కూడా అటు బాలీవుడ్ జెర్సీతో పాన్ ఇండియా డైరెక్టర్ గానే పాపులరవుతున్నాడు. అందువల్ల ఈ కాంబినేషన్ లో వచ్చేది పాన్ ఇండియా కేటగిరీనే అవుతుంది. తెలుగు-తమిళం-హిందీ మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని భారీ ప్రణాళికలతో ఈ సినిమాని తెరకెక్కించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే దేవరకొండ ఫైనల్ స్క్రిప్ట విని ఓకే చేయాల్సి ఉంది.


## 'రాధే శ్యామ్' కు భారీ ఓటీటీ ఆఫర్.. నిర్మాతలు టెంప్ట్ అవుతారా..?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "రాధే శ్యామ్". 1960ల నాటి బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ లవ్ డ్రామాగా రాధాకృష్ణ కుమార్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నాడు. కృష్ణంరాజు సమర్పణలో గోపీకృష్ణ మూవీస్ - యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందుతోంది. హిందీలో టీ-సిరీస్ భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ సినిమా షూటింగ్ కేవలం 10 రోజుల మాత్రమే మిగిలివుందని తెలుస్తోంది. షూటింగ్ లకు అనుమతి వచ్చిన వెంటనే పెండింగ్ వర్క్ కంప్లీట్ చేయనున్నారు. ఇకపోతే 'రాధే శ్యామ్' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా జూలై 30న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చెప్పిన సమయానికి ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అసాధ్యమనే చెప్పాలి. అయితే ప్రభాస్ సినిమా కోసం ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ సినిమాల మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని.. ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ భారీ ఆఫర్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. 'రాధే శ్యామ్' సినిమాకి దాదాపు రూ. 400 కోట్ల భారీ డీల్ ఆఫర్ చేస్తున్నట్లు ఓటీటీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఈ విషయమై టీ సిరీస్ - యూవీ క్రియేషన్స్ వారితో చర్చలు జరుగుతున్నాయట. గతంలో కూడా 300 కోట్ల ఆఫర్ తో వచ్చిన ఓటీటీ డీల్ ని మేకర్స్ రిజెక్ట్ చేశారు. 'రాధే శ్యామ్' చిత్రానికి 300 కోట్ల వరకు బడ్జెట్ అవుతున్నట్లు టాక్. మరి ఇప్పుడు అమెజాన్ వారు చెప్తున్న ప్రైజ్ నిజమే అయితే లాభసాటి భేరమనే అనుకోవాలి. మరి నిర్మాతలు థియేట్రికల్ రిలీజ్ కోసం చూస్తారా లేదా ఓటీటీ ఆఫర్ కి టెంప్ట్ అవుతారా అనేది తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

## ఈ అన్యాయాన్ని నియంత్రించేది ఎవరు: నిఖిల్

కరోనా, లాక్‌డౌన్ కారణంగా షూటింగ్స్ లేకపోవడంతో ఇంటికే పరిమితమైన నిఖిల్ సేవా కార్యక్రమాలతో బిజీ అయ్యారు. తన బృందంతో కరోనా బాధితులకు సాయం అందిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఆస్పత్రి పడకలు, మందులు, ఏ సాయియం అడిగినా వెంటనే తమ సేవలను అందిస్తున్నారు నిఖిల్. అయితే వైద్యం పేరుతో కొన్ని ఆసుపత్రులు సామాన్యుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్జరీ ఏదైనా సరే.. లక్షల్లోనే బిల్లు ఉంటుందని ఓ ట్వీట్ చేశారు. "నేను ఎంతోమంది ఆస్పత్రి బిల్లులను పరిశీలించగా అందులో చాలామంది రూ.10లక్షలకు పైగా ఉన్నాయి. వాటిని చెల్లించడంలో కొంతమందికి మేము చేతనైనంత సహాయం చేశాం. అయితే ఈ విషయంలో కొన్ని ఆసుపత్రులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. వీటిని నియంత్రించేది ఎవరు?' అని నిఖిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989